https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 145 | కర్నూలు | మంగళవారం, 10 అక్టోబర్ 2023

పేజీలు 09 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari





# పిటిషన్లపై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా విచారణ

- బెయిల్, కస్టడి పిటిషన్ డిస్మిస్ చేసిన ఏసీబీ కోర్టు
- రెండు పిటిషన్లను కొట్టివేస్తూ ఏసీబీ కోర్టు తీర్పు

**అమరావతి, అక్టోబర్9(శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఏసీబీ కోర్టులో చుక్కెదురైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పును వెలువరించింది. బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టి వేసింది. అదే సమయంలో సీబీఐ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను సైతం కోర్టు కొట్టివేస్తూ తీర్పును ఇచ్చింది. రూ.300 కోట్లకు పైగా స్కిల్ స్కామ్ వ్యవహారంలో అరెస్టైన చంద్రబాబు ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్నారు. చంద్రబాబు, సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా విచారణ జరిగింది. 2




## పెరిగిన మహిళా ఓటర్ల సంఖ్య



**న్యూఢిల్లీ, అక్టోబర్9(శ్రీచక్ర) :**

తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఐదు రాష్ట్రాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పెరిగినట్లు సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో 2018 ఎన్నికల సమయంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు మహిళా ఓటర్లు 992 మంది ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య 998కి చేరింది. ఛత్తీస్‌గఢ్‌లో 2018లో 995 మహిళా ఓటర్లు ఉంటే.. ప్రస్తుతం ఆ సంఖ్య 1012కు చేరింది. మధ్యప్రదేశ్‌లో 2018లో 917 ఉంటే, ఇప్పుడు 945కు చేరింది. మిజోరాంలో 2018లో 1051 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 1063కు చేరింది. రాజస్థాన్‌లో 914 మంది ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 920కి చేరినట్లు సీఈసీ పేర్కొన్నారు. ఇక మిజోరాంలో మహిళలకు ప్రత్యేకంగా 95 పోలింగ్ కేంద్రాలు, తెలంగాణలో 597, ఛత్తీస్‌గఢ్‌లో 900, మధ్యప్రదేశ్‌లో 5000, రాజస్థాన్‌లో 1600 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ ఐదు రాష్ట్రాల్లో 7.8 కోట్ల మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తెలంగాణలో 1.58 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

## నవంబర్ 3, 4 తేదీల్లో యూత్ కాన్‌క్లేవ్ -2023

**విశాఖపట్టణం,అక్టోబర్9(శ్రీచక్ర) :**

భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగానికి అనుబంధంగా ఉన్న సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్), ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజినీరింగ్ సంయుక్తంగా జాతీయ స్థాయి యువ సమ్మేళనం 'యూత్ కాన్‌క్లేవ్ -2023'ని ఈ ఏడాది నవంబర్ 3, 4 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం ఇటీవల ఆవిష్కరించారు. యువతలో నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ యువ సమ్మేళనం దోహదపడుతుందన్నారు. ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ గ్లోబల్ ఛాలెంజస్ పేరుతో జరుగుతున్న ఈ యువ సమ్మేళనంలో పరిశోధకులు, యువ ఇంజినీర్లు, స్టార్టప్‌పై ఆసక్తి గల యువత జాతీయస్థాయిలో పాల్గొనున్నారని తెలిపారు. ఐడియా థాన్, స్టార్టప్‌ల ప్రదర్శన, నమూనా ఇంజినీరింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించడం, పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. ఈ యువ సమ్మేళనంలో ఆరోగ్యరంగం, అంతరిక్షం, రోబోటిక్స్, గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్, స్మార్ట్‌సిటీ అర్బన్‌ఎ÷-లానింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్ వంటి రంగాలపై నిర్వహించే పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందజేస్తామన్నారు. మహిళలకు ప్రత్యేక అవార్డులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి హాజరు కాదలచిన వారు అక్టోబర్ 15వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

# కోడ్ కూసింది..

- మోగిన ఎన్నికల నగారా
- ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు
- అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడత పోలింగ్
- నవంబర్ 30న ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు
- వచ్చే నెల 3న నామినేషన్ల స్వీకరణ నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ నవంబర్ 10
- నవంబర్ 13న నామినేషన్ పత్రాల పరిశీలన
- నామినేషన్లు ఉపసంహరిణ చివరి తేదీ నవంబర్ 15
- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం
- రాష్ట్రంలో అమలులోకి ఎలక్షన్ కోడ్




**న్యూఢిల్లీ,అక్టోబర్9(శ్రీచక్ర):**

తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల ఐదు రాష్ట్రాల్లో 8.2 కోట్ల మంది ఓటర్లు తొలిసారిగా ఓటును వినియోగించుకోనున్న 60.2 లక్షల మంది ఓటర్లు న్యూఢిల్లీ,అక్టోబర్9(ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణలో పాటు నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నామన్నారు. 2

## ఐఐటి కాన్పూర్‌లో విద్యార్థుల మధ్య ఘర్షణ

- ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఆటగాళ్లు



**కాన్పూర్, అక్టోబర్9(శ్రీచక్ర) :**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) కాన్పూర్‌లో విద్యార్థులు చితకొట్టుకున్నారు. కళాశాలలో శనివారం జరిగిన వార్షిక క్రీడా కార్యక్రమంలో రెండు కబడ్డీ జట్ల మధ్య హింసాత్మక ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వైఎంసీఏ-ఎన్‌ఎస్‌యూటీ జట్ల మధ్య ఈ ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు పడి మరీ తన్నుకున్నారు. కుర్చీలతో దారుణంగా కొట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అయితే ఈ ఘర్షణకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ ఘటనపై ఐఐటీ కాన్పూర్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## ఇంటి కిరాయి భరించలేక ఆ దేశం విడిచివెళ్తున్న ప్రజలు

**న్యూఢిల్లీ,అక్టోబర్9(శ్రీచక్ర) :**




ప్రపంచంలోని సంపన్న దేశాల్లో ఒకటి యూరోపియన్ యూనియన్ (ఈయూ)లోని లగ్జెంబెర్గ్. ఈ దేశ ప్రజలు ఈయూలో అత్యంత సంప న్నుల క్యాటగిరీ లోకి వస్తారు. అలాంటివారు సైతం ఇంటి కిరాయిని భరించలేక జర్మనీ, బెల్జియం, ఫ్రాన్స్ దేశాలకు వెళ్లిపోతున్నారు. 6.60 లక్షల జనాభాగల గ్రాండ్ డచీ లో ఈ సమస్య తీవ్రత అధికంగా ఉంది. రెండు గదుల ఇంటిని కిరాయికి తీసుకోవాలంటే కనీసం 2,000 యూ రోలు ఖర్చు చేయాల్సి వస్తున్నదని లగ్జెంబర్గర్లు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఒకరే అయినపుడు ఈ భారా న్ని మోయలేకపోతున్నట్టు తెలిపారు. యువత, సింగిల్ పేరెంట్స్ చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. 2022 జూన్ 2023 జూన్ మధ్య కాలంలో అద్దెలు 6.7శాతం పెరిగిపోయాయి. ఎన్నికల సమ యంలో కేవలం ఇళ్ల అద్దెల సమస్య మాత్రమే ప్రధానంగా కనిపిస్తు న్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

# కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు

**మురళీ మోహన్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**అమరావతి,అక్టోబర్9(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు బాధాకరమన్న మాజీ ఎంపీ, సినీ నటుడు మురళీమోహన్.. ఆయన కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు వస్తారని ధీమా వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఓ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేసిన వ్యక్తిని సత్కరించాల్సింది పోయి జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. చంద్రబాబు అరెస్టు పట్ల దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడికి గ్రహణం పట్టిందని.. అయితే ఈ గ్రహణం ఎన్నో రోజులు ఉండదన్నారు. చంద్రబాబుకు సానుభూతి పెరుగుతోందన్న మురళీ మోహన్.. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. చంద్రబాబు మంచి నాయకుడని.. ఆయన అధికారంలోకి వచ్చి ఏపీని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం అవుతారని అన్నారు.



# కమ్యూనిస్టు పార్టీలకు కాంగ్రెస్ నుంచి ఆఫర్

- సీపీఐకి 2, సీపీఎంకు 2 సీట్లు ఇవ్వనున్నకాంగ్రెస్
- ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ఒక్కొక్క సీటు!

**హైదరాబాద్,అక్టోబర్9(శ్రీచక్ర):**

తెలంగాణలో కీలక పార్టీల మధ్య పొత్తు పొడిచింది.. తెలంగాణ రాజకీయాల్లో ఇంతకాలం కమ్యూనిస్టులు సీపీఎం, సీపీఐ ఎవరితో జట్టుకడతారన్న విషయం చర్చనీయాంశంగా మారింది. మొదట బీఆర్ఎస్‌తో అంటూ ప్రచారం జరగగా.. గులాబీ బాస్ కేసీఆర్ ఏకంగా అభ్యర్థులను ప్రకటించడంతో.. ఆపార్టీతో పొత్తు లేదంటూ కామ్రేడ్లు తేల్చిచెప్పారు. ముఖ్యంగా సీట్ల విషయంలో ఆయా పార్టీల మధ్య సయోధ్య జరగలేదంటూ ప్రచారం జరిగింది. ఇంతలోనే కమ్యూనిస్టు పార్టీలకు కాంగ్రెస్ నుంచి ఆఫర్ వచ్చింది. కాంగ్రెస్‌తో జట్టు కట్టేందుకు కామ్రేడ్లు సిద్ధమైనప్పటికీ.. సీట్ల సర్దుబాటు విషయంలో కొంచెం ఊగిసలాట నడిచింది. ఈ ఊగిసలాటకు సోమవారం బ్రేక్ పడింది. చివరకు కామ్రేడ్లు కాంగ్రెస్‌తోనే జట్టు కట్టేందుకు సిద్ధమయ్యారు. కమ్యూనిస్టులు కోరిన సీట్లకు కాంగ్రెస్ ఓకే చెప్పింది. పొత్తులో భాగంగా సీపీఐకి 2, సీపీఎంకు 2 సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ఒక్కొక్క సీటు చొప్పున ఉభయ కమ్యూనిస్టులకు మొత్తం నాలుగు సీట్లను కేటాయించింది. సీపీఐకి కొత్తగూడెం, మునుగోడు స్థానాలను, సీపీఎంకు భద్రచలం, మిర్యాలగూడెం స్థానాలను కేటాయించింది. భద్రాచలం కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను పినపాక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయించేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో కమ్యూనిస్టులకు ఉన్న ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సీపీఎం, సీపీఐ పార్టీలకు చేరో రెండు స్థానాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరు జిల్లాల్లోని పార్టీ బలం, అదే విధంగా కమ్యూనిస్టు కేడర్ కలిసివస్తుందని హస్తం పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ.. మునుగోడు ఉపఎన్నికలో భాగంగా మొదట బీఆర్ఎస్ తో ప్రయాణాన్ని ప్రారంభించిన కమ్యూనిస్టులు చివరకు.. హస్తం పార్టీతో జతకట్టడం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# పిటిషన్లపై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా విచారణ

- బెయిల్, కస్టడి పిటిషన్ డిస్మిస్ చేసిన ఏసీబీ కోర్టు
- రెండు పిటిషన్లను కొట్టివేస్తూ ఏసీబీ కోర్టు తీర్పు

**అమరావతి,అక్టోబర్9(శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఏసీబీ కోర్టులో చుక్కెదురైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పును వెలువరించింది. బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసింది. అదే సమయంలో సీబీఐ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను సైతం కోర్టు కొట్టివేస్తూ తీర్పును ఇచ్చింది. రూ.300 కోట్లకు పైగా స్కిల్ స్కామ్ వ్యవహారంలో అరెస్టైన చంద్రబాబు ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. చంద్రబాబు, సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కొట్టివేస్తూ నేడు ఏసీబీ కోర్టు తీర్పును వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఫైబర్‌నెట్, ఇన్నర్ రింగ్ రోడ్, అంగుళ్ల కేసు వ్యవహారంలో బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. అయితే, ఏసీబీ కోర్టు గతవారమే ఈ రెండు పిటిషన్లపై విచారణ పూర్తి చేసి తీర్పును మాత్రం రిజర్వ్ చేసింది. దీనిపై ఇవాళ తీర్పు వెలువరించిన ఏసీబీ కోర్టు.. రెండు పిటిషన్లను డిస్మిస్ చేసింది. అదే సమయంలో సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై కీలక వాదనలు కొనసాగుతున్నాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదనలు వినిపించగా.. సీఐడీ తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫైబర్‌నెట్‌లో అక్రమాలు జరిగాయంటూ చంద్రబాబు నాయుడుపై సీఐడీ కేసు నమోదు చేసింది. దీనిపై చంద్రబాబు నాయుడు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రా, సిద్ధార్థ అగర్వాల్ వాదనలు వినిపించగా.. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలకు చంద్రబాబుని బాధ్యుడిని చేయడం సరికాదని, రాజకీయ కక్షతో మాత్రమే కేసు నమోదు చేశారని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. రెండేళ్ల క్రితం కేసుపెట్టి చంద్రబాబుకు నోటీసులు ఇవ్వలేదని, ఇప్పుడు ఒక్కసారిగా ఆయన పేరును చేర్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. ప్రాథమిక విచారణలో చంద్రబాబు పేరు లేదు కాబట్టి కేసులో ఆయన లేరనడం సరికాదని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేశాక చంద్రబాబు ప్రమేయాన్ని గుర్తించినట్లు కోర్టుకు తెలిపారు. ఇరు వైపుల వాదనలు అనంతరం తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు.. తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసింది.మరోవైపు అంగళ్లు ఘటనలో పోలీసులు నమోదు చేసిన కేసులో చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. 'సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' పేరిట ఆగస్టు 4వ తేదీన అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. ఆ సమయంలో అంగళ్లు మీదుగా ఆయన వెళుతున్నప్పుడు వైసీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడడం, టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సహా ఆ పార్టీకి చెందిన మొత్తం 179 మంది నేతలపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులో చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసు విచారణ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లను విచారించిన విజయవాడ ఏసీబీ కోర్టు.. రెండు పిటిషన్లనూ కొట్టివేసింది.

# జూన్ 2 చరిత్రలో మరిచిపోలేని రోజు



- అప్పటి రైలు ప్రమాదంలో మృత్యువాతపడిన 291 మంది
- 28 మృతదేహాలు ఇంకా మార్చురీలోనే

**ఒడిశ్సా,అక్టోబర్9(శ్రీచక్ర) :**

భారతీయ రైల్వే చరిత్రలో అత్యంత ఘోరప్రమాదాల్లో ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల ప్రమాదం ఒకటి. జూన్ 2వ తేదీన బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో 291 మంది మరణించగా, 1,100 మందికిపైగా గాయపడ్డారు. కాగా, ఈ ఘటన జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంకా కొన్ని మృతదేహాలను గుర్తించలేదు. ప్రమాదం జరిగిన తర్వాత వందలాది మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. అయితే, వాటిలో ఇప్పటికీ 28 మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయి. ఆ మృతదేహాలకు సంబంధించిన వారు ఇప్పటి ఎవరూ రాలేదు. దీంతో అధికారులే ఆ 28 డెడ్‌బాడీస్‌కు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన అధికారులు 28 గుర్తుతెలియని మృతదేహాలను తొలగించే ప్రక్రియను ప్రారంభించినట్లు ఒక అధికారి తెలిపారు. సీబీఐ అధికారుల సమక్షంలో మృతదేహాలను కార్పొరేషన్‌కు అప్పగిస్తామని.. వాటికి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఎమ్‌సీ మేయర్ సులోచన దాస్ తెలిపారు. రాష్ట్ర, కేంద్రం, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ల ప్రస్తుత నియమాలు, మార్గదర్శకాలను అనుసరించి భువనేశ్వర్ ఎయిమ్స్ డైరెక్టర్ అధికారికంగా మృతదేహాలను దహన సంస్కారాల కోసం బీఎమ్‌సీ ఆరోగ్య అధికారికి అప్పగిస్తారని చెప్పారు. ఈ మొత్తం ప్రక్రియను వీడియో తీయనున్నట్లు వివరించారు. కాగా, రైలు ప్రమాద ఘటన జరిగిన తర్వాత 162 మృతదేహాలను భువనేశ్వర్ ఎయిమ్స్‌కు తరలించారు. అందులో 81 మృతదేహాలను మొదటి దశలో మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించారు. తర్వాత డీఎన్ఏ పరీక్షల తర్వాత మరో 53 మృతదేహాలను గుర్తించి కుటుంబ సభ్యులకు అందజేశారు. అయితే, మరో 28 మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని తెలిపారు. ఆ మృతదేహాలను డీప్ ఫ్రీజర్ కంటైనర్లలో భద్రపరిచారు. అయితే, వారి కోసం ఇప్పటి వరకూ ఎవరూ రాకపోవడంతో ప్రభుత్వమే ఆ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు సిద్ధమైంది.

# నాలుగు క్రిమి సంహారక మందుల వినియోగంపై నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం



**న్యూఢిల్లీ, అక్టోబర్9(శ్రీచక్ర):**

కొద్ది రోజుల్లో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరుగనున్న నేపథ్యంలో నిషేధిత ప్రాథమిక జాబితా(27)లోని నాలుగు క్రిమి సంహారక మందుల వినియోగాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకొన్నది. వీటిలో 'మోనోక్రొటోఫస్' పురుగుల మందుతోపాటు డికోఫోల్, డినోక్యాప్, మిథోమైల్ ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న స్టాక్‌ను క్లియర్ చేసుకొనేందుకు నిల్వల గడువు కాలం ముగిసే వరకు మాత్రమే 'మోనోక్రొటోఫాస్ 36% ఎస్‌ఎల్' అమ్మకాలు, పంపిణీ, వినియోగానికి అనుమతి ఉంటుందని ఉత్తర్వు పేర్కొన్నది. అయితే దీనిపై పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్(పీఏఎన్) అభ్యంతరం వ్యక్తం చేసింది. స్టాక్ అయిపోయేంత వరకు మోనోక్రొటోఫాస్‌ను దీర్ఘకాలం వినియోగించేందుకు ఇది అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నది. అన్ని మోనోక్రొటోఫాస్ ఫార్ములేషన్ల తయారీని నిషేధించేలా ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరాన్ని పీఏఎన్ నొక్కిచెప్పింది. 27 క్రిమి సంహారక మందుల్లో కేవలం మూడింటిపైనే నిషేధం కొనసాగించాలని, మిగతా వాటిని మినహాయించాలని పేర్కొంటూ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్(ఐసీఏఆర్) మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ టీపీ రాజేంద్రన్ కమిటీ సూచించింది. ఈ మేరకు వాటిని మినహాయిస్తూ కేంద్రం ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్ణయం తీసుకొన్నది. దీన్ని వ్యతిరేకిస్తూ పలు పౌర సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.

# కోడ్ కూసింది..

**న్యూఢిల్లీ,అక్టోబర్9(శ్రీచక్ర) :**

తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల ఐదు రాష్ట్రాల్లో 8.2 కోట్ల మంది ఓటర్లు తొలిసారిగా ఓటును వినియోగించుకోనున్న 60.2 లక్షల మంది ఓటర్లు న్యూఢిల్లీ,అక్టోబర్9(ఆర్ఎన్ఎ): తెలంగాణలో పాటు నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నామన్నారు. 40 రోజుల్లో ఐదు రాష్ట్రాల్లో పర్యటించాం. ఐదు రాష్ట్రాల అధికారులు, పార్టీల నేతలతో చర్చలు జరిపామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్నాం అని తెలిపారు. తెలంగాణలో 119, ఛత్తీస్‌గఢ్‌లో 90, మిజోరాంలో 40, రాజస్థాన్‌లో 200, మధ్యప్రదేశ్‌లో 230 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ పేర్కొన్నారు. మొత్తంలో ఐదు రాష్ట్రాల్లో 679 శాసనసభ స్థానాలున్నాయని తెలిపారు. మిజోరాం శాసనసభ పదవీకాలం డిసెంబర్ 17, ఛత్తీస్‌గఢ్ జనవరి 3, మధ్యప్రదేశ్ జనవరి 8, రాజస్థాన్ జనవరి 14, తెలంగాణ శాసనసభ పదవీకాలం జనవరి 18 ముగియనున్నట్లు పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల్లో 8.2 కోట్ల మంది పురుష ఓటర్లు, 7.8 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో 60.2 లక్షల మంది తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. తెలంగాణలోని మొత్తం 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్ల స్వీకరణ వచ్చే నెల 3న మొదలవుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ నవంబర్ 10. నవంబర్ 13న నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ నవంబర్ 15. మొత్తంగా చూస్తే నవంబర్ 3న మొదలయ్యే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 3తో ముగియనుంది. అంటే 3, 30,3 తేదీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల కోసం తెలంగాణలో 35,356 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేయనుంది. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే రెండున్నర వేలు ఎక్కువ. తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3 కోట్ల 17 లక్షల 32 వేల 727. తెలంగాణలో మొదటిసారి ఓటు వేస్తున్న యువ ఓటర్ల సంఖ్య 5 లక్షల 32 వేల 990. తెలంగాణతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలో ట్రాన్స్ జెండర్ ఓటర్ల సంఖ్య ఎక్కువుంది. తెలంగాణలో ప్రస్తుతం నమోదైన ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 2వేల 557. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన లెక్కల ప్రకారం తెలంగాణలో దివ్యాంగ ఓటర్ల సంఖ్య 5 లక్షల 6 వేల 493. ఈ ఎన్నికల్లో ఓటర్లకు ఓటింగ్ స్లిపుల పంపిణీ అన్నది గతంలో మాదిరి పోలింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు కాకుండా కనీసం వారం ముందు అందించే ప్రయత్నం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది.

# పాఠశాలల మూసివేత తగదు

- ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

**విజయవాడ,అక్టోబర్9(శ్రీచక్ర) :**

పేదలు అభివృద్ధి చెందాలంటే విద్యే మూలమని గుర్తించాలి. ఎవరో ఒత్తిడికి తలొగ్గి పాఠశాలలను మూయొద్దని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ఇటీవల ఇరు తెలుగు రాష్ట్రాల్లో పలు పాఠశాలలను మూసివేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. పాటశాలలను తగ్గించారు. అలాగే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పలు విద్ఆయర్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎపిలో విద్యను ధ్వంసం చేస్తున్న 117 జిఒను రద్దు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నారు. పాఠశాలల విలీనం పేరుతో స్కూళ్లు మూసివేయడం విరమించుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని పలు సంఘాలు హెచ్చరించాయి. ఓట్ల కోసం విద్యా వ్యవస్థను పాడు చేయవద్దని కోరారు. గ్రామాల్లో విద్యార్థులు ఉన్నారని అయినా అక్కడి స్కూళ్లను ఎత్తివేస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ విద్యకు పేదలు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు అందుబాటులో ఉన్న పాఠశాలలను ఎలా మూసివేస్తారని ప్రశ్నించారు. జగన్ పాలనలో కోవిడ్ తర్వాత 13 లక్షల మంది విద్యార్థులు చదువు మానేశారని వివరించారు. ఏ జిల్లాలో ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయో వివరించారు. జాతీయ నూతన విద్యా విధానం పేరుతో 3,4,5, తరగతులను హైస్కూలులో విలీనం చేయడంవల్ల పాఠశాలల్లో గందరగోళం నెలకొందన్నారు. క 117 జిఒ ద్వారా విద్యార్థుల సంఖ్యను సాకుగా చూపి స్కూళ్లను తొలగించి ఉపాధ్యాయ సిబ్బందిని సర్దుబాటు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్య పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆర్థిక శాస్త్రంలో క్లాడియా గొల్డిన్‌కు నోబెల్?

**న్యూఢిల్లీ,అక్టోబర్9(శ్రీచక్ర):**

ప్రతిష్టాత్మక ఆర్థిక శాస్త్ర నోబెల్? బహుమతి ఈ ఏడాది అమెరికాకు చెందిన ప్రొఫెసర్? క్లాడియా గొల్డిన్?ను వరించింది. లేబర్ మార్కెట్‌లో మహిళా కార్మిక ఉత్పాదక శక్తిపై పరిశోధనకు గాను ఈ అవార్డును ప్రకటించింది రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్.హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్?గా పని చేస్తున్న ఈమె.. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మహిళల్లో మూడోవారు. క్లాడియా గోల్డిన్.. ప్రస్తుతం హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. అర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న మూడో మహిళగా గోల్డిన్ ఖ్యాతినార్జించారు. లేబర్ మార్కెట్‌లో మహిళల పాత్రపై అవగాహన పెంచుకోవడం సమాజానికి ఎంతో ముఖ్యమని నోబెల్ కమిటీ పేర్కొంది. ఈ అంశంలో గోల్డిన్ చేసిన పరిశోధనలు భవిష్యత్తులో అడ్డంకులు అధిగమించేందుకు మార్గం చూపినట్లు తెలిపింది. గోల్డిన్ పరిష్కారాలు చూపకపోయినా ఆమె చేసిన పరిశోధన ఈ సమస్యను అధిగమించేందుకు విధాన నిర్ణేతలకు ఉపయోగపడనున్నట్లు నోబెల్ కమిటీ పేర్కొంది. ఈ ఏడాది నోబెల్ పురస్కారాల ప్రకటన గత సోమవారం ప్రారంభమైంది. తొలిరోజు వైద్య శాస్త్రంలో ఇద్దరికి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. కొవిడ్ మహమ్మారిపై పోరు కోసం సమర్థ ఎంఆర్ఎన్ఏ టీకాల అభివృద్ధికి మార్గం సుగమం చేసిన శాస్త్రవేత్తలు కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌కు ఈ అవార్డు లభించింది. మంగళవారం భౌతిక శాస్త్ర విభాగంలో అమెరికాకు చెందిన పెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు, బుధవారం రసాయనశాస్త్ర విభాగంలో అమెరికాకు చెందిన మౌంగి బవెండి, లూయిస్ బ్రూస్, అలెక్సీ ఎకిమోవ్‌కు ప్రకటించారు. గురువారం రోజున సాహిత్యం విభాగంలో నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసేకు ప్రకటించారు. శుక్రవారం రోజున ప్రకటించిన 2023 నోబెల్ శాంతి బహుమతిని ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నార్గెస్ మొహమ్మదిని వరించింది.

# మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారు

- మజ్లీస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,అక్టోబర్9(శ్రీచక్ర):**

తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంపై మజ్లీస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. తెలంగాణలో మూడో సారి కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. తాము పోటీచేసే ప్రతి చోటా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంఐఎం తొలిసారిగా పోటీ చేయనున్నట్లు ఒవైసీ ప్రకటించారు.



# జర్నలిస్టుల స్థలాల అభివృద్ధికై కలెక్టర్ ఆర్డీవోకు ఆదేశాలు

పరిశీలనకు వస్తున్నాం కర్నూల్ ఆర్డీవో హరి ప్రసాద్ జర్నలిస్టులకు హామీ

**కర్నూలు, అక్టోబర్ 9(శ్రీచక్ర)**

కర్నూలు మండల పరిధిలోని జగన్నాథ గట్టు లో జర్నలిస్టుల స్థలాల అభివృద్ధికై విచారించేందుకు కర్నూల్ ఆర్డీవో హరిప్రసాద్ ను పరిశీలించేందుకు ఆదేశాలు ఇచ్చారని కర్నూలు జిల్లా కలెక్టర్ గుమ్మల సృజన చెప్పారని ఏపీజేఎఫ్ ఫోటో వీడియో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి తెలిపారు. సోమవారం కర్నూలు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన స్పందన కార్యక్రమంలో జగన్నాథ గట్టులో జర్నలిస్టుల ప్లాట్ లఅభివృద్ధి కొరకు నీటి వసతి, విద్యుత్ వసతి, రోడ్ల నిర్మాణం చేపట్టాలని జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీజేఏ ఫోటో వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ఇచ్చిన ప్లాట్లలో అభివృద్ధికి నోచుకోవడం లేదని అక్రమణాలకు గురవుతుందని తక్షణమే చర్యలు తీసుకొని మంచినీటి వసతి కరెంటు వసతి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కర్నూలు జిల్లా కలెక్టర్ గుమ్మల్ల సృజన గారిని తులసి వినతి పత్రం అందజేయడంతో తక్షణమే స్పందిస్తూ కర్నూల్ ఆర్డీవో హరి ప్రసాద్ ను ఆదేశిస్తూ జగన్నాథ గట్టు జర్నలిస్టుల స్థలాలను పరిశీలించాలని కోరినట్లు చెప్పారు. కర్నూలు ఆర్డీవో హరి ప్రసాద్ స్పందిస్తూ



జగన్నాథ గట్టు జర్నలిస్టుల ప్లాట్లను పరిశీలించేందుకు వస్తున్నామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టుల మధుసూదన్ రెడ్డి, నజీర్, గంగాధర్ పాల్గొన్నారు

# పెద్దకడబూరును కరువు మండలంగా ప్రకటించాలి

రైతు సంఘం ధర్నా

**పెద్దకడబూరు, అక్టోబర్ 9 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరును కరువు మండలంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల మూలంగా మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కావున మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెద్దకడబూరు ను కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. అలాగే రైతులు సాగు చేసిన వరి పంటను దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ ఆఖరు వరకు ఎల్లెల్సీకి సాగునీరు విడుదల చేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 50వేల నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని తెలిపారు. గ్రామాలలో పనులు కరువైయ్యాయని, కూలీలకు ఉపాధి పనులను అమలు చేయాలని, కౌలు రైతులకు మూడు సంవత్సరాల వ్యవధి వుండేటట్లు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు



వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు, ఉప్పర ఈరన్న, రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేగువేరా 56వ వర్ధంతి వేడుకలు

**పెద్దకడబూరు, అక్టోబర్ 9 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని నౌలేకల్ గ్రామంలో ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 56వ వర్ధంతి వేడుకలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి జి.నారాయణ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం, భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఆఖరి క్షణం వరకు పోరాడిన ధీరుడు కోట్లాదిమంది యువత గుండెల్లో నిలిచిన గెరిల్లా యోధుడు చేగువేరా అని కొనియాడారు. ఒక గేరెల్లా విప్లవకారుడు, మనసున్న డాక్టర్, మహాకవి, గొప్ప రచయిత , ప్రాణమిచ్చే స్నేహితుడని, క్యూబా అభివృద్ధి కోసం పోరాడిన యోధుడు, అన్నిటికి మించి అమెరికా సామ్రాజ్యవాదులకు సింహ స్వప్నమని ప్రశంసించారు. చెగువేరా జీవితమే నేటి తరానికి ఆదర్శమని, చేగువేరా తన మిత్రుడులతో కలిసి లాటిన్ అమెరికాను మొత్తం మోటార్ యాత్ర ద్వారా చుట్టేశారన్నారు. దోపిడీని అరికట్టాలని, పేద ప్రజలకు అండగా నిలబడాలని మోటారు సైకిల్ యాత్రలోనే ఒక నిర్ణయానికి వచ్చారని, వైద్యుడిగా కొంతమంది రోగులకు వైద్యం చేసే బదులు సమాజానికి పట్టిన అత్యంత ప్రమాదకరమైన జబ్బును వదిలించాలనుకున్నాడని గుర్తు చేశారు. సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా పోరాడి క్యూబాలో విప్లవాన్ని విజయవంతం చేశాడన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా స్పందించగలగాలని, నేడు ఈ మాటే కోట్లాది మంది యువతకు ఆదర్శంగా మారిందని, సమాజంలో



జరుగుతున్న అన్యాయాన్ని, అణచివేతను యువత ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు నరసింహులు, యం.పీరా, యం. నజీర్, బి. నవీన్, యం. ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం చిత్రపటానికి ఘన నివాళి

**కర్నూలు, అక్టోబర్ 9(శ్రీచక్ర) :**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన వారసుడు బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి సందర్భంగా కర్నూలు పట్టణ బీఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కర్నూలు అసెంబ్లీ అధ్యక్షులు కే మధుకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా మరియు కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాన్షిరామ్ తల్లిదండ్రులు ఆయనకు వివాహం చేయాలని అనుకొని వధువు ఇంట్లో తాంబూలం కూడా తీసుకున్నారు ఈ విషయం కాన్షిరామ్‌కి తెలియజేశారు,1965లో కాన్షిరామ్ తన తల్లిదండ్రులకు 25 పేజీల ఉత్తరం రాశారు నేను పెళ్లి చేసుకోనుఇల్లు పరివాహాన్ని పట్టించుకోను,తన బంధుమిత్రుల ఇండ్లలో జరిగే శుభకార్యాలకు హాజరుకాను నాకోసం వ్యక్తిగతంగా ఎలాంటి ఆస్తి కూడబెట్టుకోను బహుజన సమాజమే నా కుటుంబం అంబేద్కర్ చేపట్టిన మహోన్నత ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడమే నా జీవిత లక్ష్యం,జపాన్ పాకిస్తాన్ కంటే అతి పెద్ద భూభాగమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన మహిళ కుమారి మాయావతిని ముఖ్యమంత్రి చేసిన బహుజన వీరుడు కాన్షీరామని 2024లో కుమారి మాయావతిని ప్రధానమంత్రి నీ చెయ్యడమే తమ లక్ష్యం అని కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి గాడి అరుణ్ కుమార్






తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ నగర అధ్యక్షులు షేక్ సాధిక్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె రవికాంత్, నగర ఉపాధ్యక్షులు ఫిరోజ్ బాషా, అసెంబ్లీ ట్రెజరర్ రాజేష్, నగర ట్రెజరర్ సాల్మన్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, దేవన్న, సవారన్న, కృష్ణ, రాజ్ కుమార్, కేసన్న, సుంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా బొంతల కృష్ణ

**శ్రీచక్ర మార్కాపురం**

మార్కాపురం పట్టణానికి చెందిన బొంతల కృష్ణ భారతీయ జనతా పార్టీ జిల్లా.కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ.2014 నుండి 2018 వరకు ప్రకాశం జిల్లా, బిజెపి,వైస్ ప్రెసిడెంటు గానుసేవలుఅందించాను అలాగే 2019 నుండి 2023 వరకు బిజెపి,కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా సేవలు అందించాను ఇప్పుడు ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగాఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమించడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి కి అలాగే జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి కి బాపట్ల ఇంచార్జ్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు



# అన్యాక్రాంతమైన క్రైస్తవ అస్తుల పరిరక్షణకై కృషి

కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష



**కర్నూలు స్పోర్ట్స్, అక్టోబర్ 9 (శ్రీచక్ర) :**

కర్నూలు నగరంలో అన్యాక్రాంతమైన క్రైస్తవ అస్తుల పరిరక్షణకై కృషి చేస్తానని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష పేర్కొన్నారు. కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రాం" లో భాగంగా సోమవారం కర్నూలులోని ప్రకాష్ నగర్‌లోని చర్చి పాస్టర్లను, క్రైస్తవ మతపెద్దలను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాస్టర్లు కెపిఎస్ విజయం, సభ్యుల మంచి ఆరోగ్యంకై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ కర్నూలులో అన్యాక్రాంతమైన క్రైస్తవ అస్తులను తిరిగి ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ సభ్యులు శ్రీను, హరినాథ్, భార్గవ్, డాక్టర్ మధు, ప్రేమ్, నరేష్ పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పరిష్కరించాలలి

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు, అక్టోబర్ 9(శ్రీచక్ర)**

జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియం పునర్ నిర్మాణంలో ఉన్న కారణంగా కర్నూలు నగరంలోని (కర్నూలు 2 టౌన్ పిఎస్ ప్రక్కన ) కొత్తపేట దగ్గర ఉన్న కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 117 ఫిర్యాదులు వచ్చాయి. నా ప్రమేయం లేకుండా నా ఎస్ బీ ఐ ఖాతా నుండి విడతల వారీగా గుర్తు తెలియని వ్యక్తులు రూ. 600, 1500, 7500, 1700 డబ్బులు తీసుకున్నారని గూడూరు మండలం, బూడిదపాడు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు.నా కుమారునికి రైల్వే డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నాయకల్లుకు చెందిన రవికుమార్, పందిపాడుకు చెందిన ఈరన్న కలిసి మా నుండి రూ. 4 లక్షల 50 వేలు తీసుకుని మోసం చేశారని కల్లూరు మండలం పందిపాడు గ్రామానికి చెందిన రామచంద్రుడు ఫిర్యాదు చేశారు. 5 సం.రాల పాటు, సంవత్సరానికి రూ. 10 వేల మాదిరిగా ఎల్ ఐ సి ప్రీమియం డబ్బులు కట్టించుకుని ఎల్ ఐ సి లో పని చేస్తున్న గిడ్డ మహమ్మద్ అడిగితే ఇవ్వడం లేదని పెద్దకడుబూరుకు చెందిన ఖాదర్ ఫిర్యాదు చేశారు.నా అల్లుడు గోపాల్ తన పేరు మీద నా ఇంటిని రాసి ఇవ్వాలని నన్ను కొట్టి ఇంటి నుండి బయటకు పంపించాడని, నాకు జీవన ఆధారం లేకుండా చేశాడని, బాడుగకు ఉంటున్నానని, కర్నూలు, సంజీవయ్య నగర్ కు చెందిన బోయ చిన్నమ్మ ఫిర్యాదు చేశారు. నాకు ఆడ బిడ్డ పుట్టిందని, భర్త, అత్త, ఆడపడచులు అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేస్తున్నారని హొళగుందకు చెందిన వడ్డె మంగమ్మ ఫిర్యాదు చేశారు. నా ఇంటి అవసరాల నిమిత్తం కర్నూల్ ముత్తూట్ ఫైనాన్స్ లో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నాను. డబ్బులు కట్టాలని చెప్పారు. మా నాన్నకు ఆరోగ్యం బాగా లేక వెళ్ళలేక పోవడంతో నాకు చెందిన బంగారం ను ఆక్షన్ లో వేలం వేసి అమ్మేశామని చెబుతూ వివరాలు అడిగితే చెప్పకుండా మోసం చేస్తున్నారని నందికొట్కూరు కు చెందిన సుధారాణి ఫిర్యాదు చేశారు. నా భర్త ప్రభాకర్ చనిపోయాడు. కర్నూలు , శ్రీనగర్ లో ఉన్న అర్ధ సెంటు స్థలం లో అప్పు చేసి గుడిసె వేశాము. ఇంటి ప్రక్కల వారు ఆ స్థలాన్ని ఆక్రమించుకోవాలని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలుకు చెందిన మహేశ్వరి ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సిఐలు పాల్గొన్నారు.

# బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గా పువ్వడి దామోదర్

**శ్రీచక్ర, కనిగిరి**

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన పువ్వాడి దామోదర్ ను బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు గా బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి అధికారకంగా ప్రకటించారు.దామోదర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీ బల పడటానికి కృషి చేస్తాను అని తెలియజేసారు ,ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి , యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మరియ జిల్లా నాయకులందరికి ధన్యవాదాలు తెలియజేసారు .




## కె టి సి పాపారాయుడు కి గురు స్పందన పురస్కారం



**శ్రీచక్ర, కనిగిరి**

స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్యర్యంలో స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాద్యాయ వృత్తిలో అంకిత భావం మరియు సామాజిక బాధ్యత కలిగిన నాలుగు జిల్లాల లకు ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి) చెందిన 150 మంది ఉపాధ్యాయులకు గురు స్పందన పురస్కారం అనే అవార్డు ను అందజేయడం జరిగింది. ఈ గురు స్పందన పురస్కారం కి కనిగిరి కె టి సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె టి సి పాపారాయుడు కి అందజేయడం జరిగింది. ఈ పురస్కారం అందుకున్న కె టి సి పాపారాయుడు నీ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐ పి ఎస్ అధికారి శిఖామణి గారు, యం ఎల్ సీ పర్వతనేని చంద్ర శేఖర్ గారు, క్విజ్ కళాశాల ప్రిన్సిపాల్, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు చెక్కుల పంపిణీ



**శ్రీచక్ర మార్కాపురం**

జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలైన మార్కాపురం నియోజకవర్గం మరియు యర్రగొండపాలెం నియోజకవర్గంలోని జన సైనికులకు ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ పాకనాటి గౌతమ్ గార్ల చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయటం జరిగింది.లి ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, పట్టణ నాయకులు, మండలాల నాయకులు, మార్కాపురం నియోజకవర్గ, యర్రగొండపాలెం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొనడం జరిగింది

## అఖిల భారత తపాలా ఉద్యోగుల సమన్వయ కమిటీ, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ పిలుపు మేరకు.

**శ్రీచక్ర మార్కాపురం**



పట్టణంలోని కోర్ట్ సెంటర్లో గల పెద్ద పోస్ట్ ఆఫీస్ నుండి ఈ రోజు అనగా 09.10.23 ఉదయం 10.00 గంటలకు మార్కాపూర్ డివిజన్ ఆఫీస్దగ్గరగేట్మీటింగ్ .సయ్యద్.సుభాని డివిజనల్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో అసిస్టెంట్ సెక్రటరీ అర్షద్ ఖాన్ సెక్రటరీ ప్రవీణ్ రాజ్ పోస్టుమెన్ సెక్రటరీ ఐ శంకర్ మరియు పోస్టల్ సిబంది . పాల్గోన్నారు.నూనె రమణారెడ్డి రాష్ట్ర ఉపాధక్షుడు గ్రూప్ సి . మాట్లాడుతూ. ఈ క్రింది డిమాండ్స్ అన్ని నెరవేర్చలని కోరారు ఆఫీస్ లో వాడే సిస్టమ్స్, ప్రింటర్స్, యు.పి.ఎస్ రిపేర్ అయినప్పుడు... ఎస్ పి ఎం .ల కు ఇబ్బంది లేకుండా. ఏ.ఎం.సి సర్వీసులు అందుబాటులోకి తేవాలి.' సి.క్లాస్ ఆఫీస్ ల లో వున్న పాత సిస్టమ్స్ కి బదులు కొత్తవి సప్లై చేయాలి ఇంటర్మీడియట్ కాలేజీ యొక్క గుర్తింపు సర్టిఫికెట్ సబ్మిట్ చెయ్యని కారణంగా పెండింగ్ లో ఉంచిన అన్ని సీ.ఈ.ఏ బిల్లులను వెంటనే పాస్ చెయ్యాలి. పిబి .ఈ. ఎల్.అనుబంధ యూనియన్ ల కు ఇస్తున్న పూర్తి స్థాయి ట్రేడ్ యూనియన్ సౌకర్యాలను వెంటనే రద్దు చేయాలి ఎస్.ఎం.ఆర్ ల ను, ఈ సి బి, మెమో ల ను వెంటనే ఆపి వేయాలి టార్గెట్ల పేరు తో ఉద్యోగులను మానసిక ఒత్తిడి కి గురి చేయడం ఆపాలిపోస్టుమెన్ ల కు ఏ ఆర్ లు ఏ.పీ ఆలస్యం కాకుండా.క్రమబద్ధంగా ఇవ్వాలి మెయిల్ ఓవర్సీర్ ల పెండింగ్ టి ఏ. బిల్లులు వెంటనే పాస్ చెయ్యాలి టార్గెట్లు చెయ్యని సభ్యులకు ఏపీ. ఏ .ఆర్ .లో తక్కువ మార్కులు వెయ్యడం టి ఏ బిల్లులు / సి ఈ ఏ బిల్లులు పాస్ చెయ్యక పోవడం ఆపాలి పోస్ట్ ఆఫీస్ ల కు తక్కువ గా సరఫరా అవుతున్న స్టేషనరీ ఫారాల పై చర్యలు చేపట్టి, తగ్గినన్ని సరఫరా అయ్యేలా చూడాలి కొత్తగా ఏర్పడిన మార్కాపురం డివిజన్ లో వున్న స్టాఫ్ కొరత సమస్యను తీర్చాలి పి.ఓ ఓయ్ కింద ఫండ్ ఎప్పుడు అందుబాటులో ఉంచాలి.

# నా మట్టి నా దేశం ..మహా కలశం ప్రతిష్ఠ

**శ్రీ చక్ర వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుండి నా మట్టి నా దేశం కార్యక్రమంలో సేకరించిన మట్టి కలిశాలను అన్నీ కలిపి మహా కలశం ప్రతిష్టించి స్థానిక సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు మరియు ఎంపీడీవో చేవూరి శ్రీదేవి చేతుల మీదుగా మహా కలశంలో మట్టిని సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నా మట్టి నా దేశం పిలుపుతో యావత్ దేశం నుంచి పంచాయతీ వరకు స్థానిక పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా సేకరించిన మట్టిని మండలంలోని మహా కలశంలో సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 75 సంవత్సరాలు స్వాతంత్రం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో సేకరించిన మట్టి కలశాలను సోమవారం నాడు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహా కలశం ప్రతిష్టించి అందులో అన్ని పంచాయతీల నుంచి సేకరించినటువంటి మట్టిని సమర్పించడం జరిగింది అని తెలిపారు. ఈ మహా కలశం లో ఉన్నటువంటి మట్టిని జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ ఒక్క మట్టిని కొంతమంది అధికారులతో ఢిల్లీలోని పార్లమెంటుకు తరలించడం జరుగుతుందని అన్నారు. అక్కడ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా నా మట్టి నా దేశం కార్యక్రమం లో మహా కలశాలను పార్లమెంట్ ఆవరణలో ప్రతిష్టించి తిరిగి ప్రతిష్టించినటువంటి కొంత




మట్టిని మళ్లీ రాష్ట్రానికి, జిల్లాకి, మండలానికి, పంచాయతీకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఆధ్వర్యంలో కార్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుక్షణం పేదల పక్షంగా చేగువేరా ఫౌండేషన్

**శ్రీచక్ర గూడూరు**

సేవకు ప్రతి రూపంగా చేగువేరా ఫౌండేషన్ సేవలు వున్నాయని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కొనియాడారు.తిరుపతి జిల్లా గూడూరుకు సమీపంలోని వేముల పాలెం గ్రామంలో నివసిస్తున్న హరిజన,గిరిజన,పేద ప్రజలకు శీతా కాలాన్ని పురస్కరించుకుని చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది.చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబు అధ్వర్యంలో జరిగిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్డీవో కు చేగువేరా పైలట్ టీమ్,స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.ముందుగా చేగువేరా 56వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రామిక విభాగం నాయకులు మండ్ల రాజేష్ గారి కుమార్తె (కీ.శే) మండ్ల అజిత జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబు మాట్లాడుతూ చేగువేరా ఫౌండేషన్ అనుక్షణం పేదల పక్షంగా సేవలు అందిస్తుందన్నారు.అక్టోబర్ 9న సోమవారం చేగువేరా 56వ వర్ధంతి తో పాటు,చేగువేరా ఫౌండేషన్ స్థాపించి 11 సంవత్సరాలు పూరై 11వ వార్షికోత్సవం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు.ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ చేగువేరా ఫౌండేషన్ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడటం అభినందనీయమన్నారు.చేగువేరా కూడా పీడిత ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగువేరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణ,కార్యదర్శులు ఎస్.కే.రఫీ,ఎస్.కే అన్వర్ భాష,ఒరేపల్లి




బాబు,మధుసూధన్ రెడ్డి,నరేష్ రెడ్డి,టి.ఆర్,మని,పైలట్ టీమ్ సురేష్ రెడ్డి,కిషోర్,అజయ్ రెడ్డి,వినోద్,మోనిష్,శ్రీనివాసులు,లక్ష్మి నారాయణ,శ్రీధర్,ప్రభాకర్,పోలయ్య,వెంకటేశ్వర్లు,అంకయ్య,దిలీప్ రెడ్డి,వేముల పాలెం వైసిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి,శ్రీనివాసులు,చింతల శేషయ్య,విక్రమ్,సుబ్బారావు,గోవింద్,అరవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు రూరల్ ఏ.ఈ.గావెంకటేశ్వర్లు పదవి భాద్యతలు స్వీకరణ

**శ్రీచక్ర గూడూరు**

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు రూరల్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా వెంకటేశ్వర్లు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.గూడూరు రూరల్ పరిధిలో గల గ్రామాలలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాను అన్నారు. ప్రజలు ఎవరైనా ఇంటికి విద్యుత్ మీటర్లు మంజూరు కొరకు, దళారులను నమ్మకుండా నేరుగా విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలాన్నారు. ఆయా గ్రామ సచివాలయం లలో విద్యుత్ శాఖ కు చెందిన ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారని, అతనిని సంప్రదించి ఎటువంటి విద్యుత్ సమస్య ఉన్న తెలియజేసిన తరువాత, వాటిని పరిష్కరించేలా చూస్తామన్నారు.గూడూరు మండలం లోని ప్రజలు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. గూడూరు మండలం లోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తెలిపారు.



# యన్.వి.యమ్.యస్.ఫెలోషిప్ ను అందుకున్న డాక్టర్ బింధు మీనన్

**శ్రీచక్ర నెల్లూరు**

నెల్లూరు అపోలో హాస్పిటల్ న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బింధు మీనన్ ప్రతిష్ఠాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( %చీూవీ% ) ఫెలోషిప్ ను అందుకున్నారు. బెంగుళూరులోని %చీూవీ% లో జరిగిన 63వ వార్షికోత్సవంలో భాగంగా డాక్టర్ బింధు మీనన్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధన, ప్రచురణలు, కాన్ఫరెన్స్ లలో ప్రదర్శన, సైంటిఫిక్ కమిటీలో పదవులు, సమాజసేవ అనే అంశాలను పరిగణలోకి తీసుకున్న నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ బింధు మీనన్ ను ఫెలోషిక్ కు ఎంపిక చేసి అందజేసింది. ఈ కార్యక్రమంలో కర్నాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్, కర్నాటక ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘెల్, భారత సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి ఎస్.కె. సరిన్ తదితరులు పాల్గొన్నారు.



# అధికవేగంతో, విశ్రాంత ఉద్యోగిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

**శ్రీచక్ర గూడూరు**

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం లోని వివేకానంద రోడ్డులో ద్విచక్ర వాహనం పై,ఓ యువకుడు వేగంగా వెళుతు,రోడ్డుపై నడిచి వెళుతున్న జనార్ధన్ అనే విద్యుత్ విశ్రాంత ఉద్యోగిని ఒక్కసారి గా,ఢీకొనడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా, మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో అతను మార్గమధ్యలోనే మృతి చెందారు. మృతుడు గూడూరు రెండో పట్టణానికి చెందిన ట్రాన్స్ కో రిటైర్డ్ ఉద్యోగి జనార్ధన్ రెడ్డి (65) గా గుర్తించారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# సూళ్లూరుపేట యస్సై గా,వై. బ్రహ్మ నాయుడు పదవీ భాధ్యతలు స్వీకరణ

**శ్రీచక్ర సూళ్లూరుపేట**

ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా,వై. బ్రహ్మ నాయుడు ,సోమవారం నాడు పదవి భాద్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు పలువురు యస్సై లను, బదిలీ చేయడం జరిగింది.ఈ బదిలీల్లో భాగంగా నే,సోమవారం నాడు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ కు ఆయనను బదిలీ చేయడం జరిగింది.గతంలో ఆయన గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో, యస్సై గా భాద్యతలు నిర్వహించారు. అక్కడి నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన ఉన్నత అధికారులు ఆయనను సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయడం జరిగింది. దీంతో స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి, పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలందరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన



హెచ్చరించారు.

# స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం

**ఏలూరు,అక్టోబరు,9 (శ్రీచక్ర)**

జగనన్నకు చెబుదాం స్పందనలో అందిన అర్జీలకు సత్వరపరిష్కారాన్ని అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో పాటు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, జిఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసరు రమణ, హాజరై ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 414 అర్జీలను స్వీకరించామని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన ఫోటోతో సహా అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి సోమవారం మండల టీం అర్జీల ఆడిట్ పై చర్చించారు. వివిధ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలను అరగంటకు మించి వేచిచూడకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా, మండల అధికారులతో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ స్పందన అర్జీల్లో రీఓపెన్ అయిన వాటిని పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేయాలన్నారు. స్వమిత సర్వేకు



సంబంధించి పనులన్నీ వేగవంతం చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్, విఆర్వోలు, ఇందుకు సంబంధించిన సర్వేని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకెవైసి, రీ సర్వే, రెవిన్యూ సర్వీసెస్ కు సంబంధించిన అంశాలను పెండింగ్ లేకుండా చూడాలని తహశీల్దార్లను ఆదేశించారు.

# రాష్ట్రంలో ఆరోగ్యానికి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

నవుడూరు గ్రామ సర్పంచ్ నల్లిమెల్లి వేణుక.

**భీమవరం అక్టోబర్ 9,శ్రీ చక్ర**

నౌడూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గ్రామగ్రామ సర్పంచ్ నల్లి మెల్లి వేణుక సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వేణుక మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల వద్ద వైద్య సేవలు పొందాలని అన్నారు. అంతేకాకుండా అన్ని రకాల పరీక్షలు కూడా ఈ శిబిరంలో ఉచితంగా చేస్తున్నారని, ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శిబిరం వద్దకు వచ్చిన ప్రజలను ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. వారికున్న అనారోగ్య పరిస్థితులపై అక్కడ ఉన్న వైద్యులతో చర్చించి, మంచి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.వసంత వాణి ప్రసాద్, ఎంపీడీవో కే. జ్యోతి డాక్టర్ రవికుమార్. నవుడూరు శివాలయం చైర్మన్ ఏళ్ల బండి ఏడుకొండలు, మడుగు పోలవరం సర్పంచ్ బోనం పరమేశ్వరరావు వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయం పాల్గొన్నారు.



# బాడీ బిల్డింగ్ పోటీల్లోగెలుపొందిన విన్నర్ కటికల సామ్యూల్ కు గౌరవ సత్కారం

**భీమవరం అక్టోబర్ 9 శ్రీ చక్ర**

కృషి పట్టుదల క్రమశిక్షణ తో మనము అనుకున్నది ఏదైనా సాధించవచ్చు అని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం గునుపూడి కటిక శామ్యూల్ బాడీ బిల్డింగ్ లో తన సత్తా నిరూపించుకున్నాడని దీనికి స్కై జిమ్ కోచ్ గోవింద్ శ్రమ ఎంతో ఉందని సీనియర్ ఆర్టిస్ట్ కమలహాసన్ అన్నారు. ఈ మేరకు భీమవరం వీరమ్మ పార్క్ వద్ద స్కై జిమ్ కార్యాలయంలో జిమ్ యజమాని కంకటాల శివా ఆధ్వర్యంలో విన్నర్ కటికల సామ్యూల్ కు గౌరవ సత్కారం అందించారు. ఈ సందర్భంగా జిమ్ యజమాని కంకటాల శివా మీడియాతో మాట్లాడుతూ విజయవాడ న్యూ రాజేశ్వరి పేట లో ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వారి సెంట్రల్ జోన్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ ఆంధ్ర ప్రదేశ్ కేర్ అండ్ షేర్ స్కూల్ వారు నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో 70 కేజీ ల వెయిట్ విభాగంలో భీమవరం మా స్టూడెంట్ కటికల సామ్యూల్ ప్రథమ బహుమతి పొందడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరికి ఆస్తులు అంతస్తులు కంటే కార్యసాధన ముఖ్యమని బాడీ బిల్డింగ్ అంటే చాలా కష్టతరమైన సాధన అని దేహ దారిధ్యాన్ని పెంపొందించడానికి అమితమైన కృషి చేయాలని ఆ కృషి ఫలితమే ఈరోజు విజయమని బాడీ బిల్డింగ్ ప్రాక్టీస్ చేసే ప్రతి ఒక్కరు వివిధ పోటీల్లో పాల్గొని గెలుపుతో భీమవరంకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. జిమ్ ట్రైనర్ నడిపల్లి రత్నరాజు మాట్లాడుతూ నాకు వేన్నంటూ ప్రోత్సహిస్తూ మా దగ్గర డబ్బున్న లేకపోయినా మాకు పౌష్టిక ఆహారం దానికి తగ్గ శిక్షణ అందిస్తూ మా అందరికీ ఆదర్శంగా నిలిచినమన్నారు. మా జిమ్ యజమాని కంకటాల శివా ప్రత్యేక ధన్యవాదాలు తెలుసుకుంటున్నామని. కూలి నాలి పని చేసుకుంటూ



బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రథమ స్థాయి బహుమతి పొందాడంటే ఇదంతా జిమ్ యజమాని కంకటాల శివా కారుకులనీ వారంతా హర్షధ్వనాలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విస్సాక్ బాబు, మహేష్, తేజ, భేన్ని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల సభకు తరలిన నియోజకవర్గ వైసిపి నేతలు

**శ్రీ చక్ర ఉదయగిరి**



ఉదయగిరి నియోజకవర్గం లోని 8 మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతినిధుల సభకు భారీగా తరలి వెళ్లిన వైఎస్ఆర్సిపి నేతలు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా క్షేత్రస్థాయి ద్వితీయ శ్రేణి నాయకులను రాబోయే సార్వత్రిక ఎన్నికలకు దిశా నిర్దేశం చేయుటకు ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభకు నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వరికుంటపాడు మండలంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్ ,మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, %యిఎం% కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు, తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ జక్కం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగుంటి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ మధు, వైఎస్ఆర్సీపీ నాయకులు గవద కట్ల మల్లికార్జున్, అంబటి రాజేష్ యాదవ్ తదితరులు తరలి వెళ్లారు. అలాగే దుత్తలూరు మండల కన్వీనర్ దొంతు రెడ్డి వాసుదేవ రెడ్డి, ఎల్వీ మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు. అలాగే వింజమూరు మండలం నుండి జడ్పిటిసి బాలకృష్ణారెడ్డి, స్థానిక మండల కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు,ఆనంగి రమణయ్య, రెండో మండల ఉపాధ్యక్షులు సుమలత, నాలుగో వార్డ్ నాయకులు సురేష్, జే సి ఎస్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయమే లక్ష్యంగా పనిచేయండి : మాజీ మంత్రి నారాయణ పిలుపు



**శ్రీచక్ర నెల్లూరు**

నెల్లూరు 10వ డివిజన్ లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నేతలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని సిద్ధంగా ఉండాలని సూచించారు. వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే జైలు నుంచి విడుదల అవుతారాని అన్నారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు.

# గూడూరు రూరల్ యస్సై గా, యమ్. మనోజ్ కుమార్ పదవీ భాధ్యతలు స్వీకరణ



**శ్రీచక్ర గూడూరు**

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా, యమ్. మనోజ్ కుమార్ ,సోమవారం నాడు పదవి భాద్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు పలువురు యస్సై లను, బదిలీ చేయడం జరిగింది.ఈ బదిలీల్లో భాగంగా నే,సోమవారం నాడు గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ కు ఆయనను బదిలీ చేయడం జరిగింది.స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రూరల్ పరిధిలో ఉన్నటువంటి, పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలందరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# అత్యంత వైభవంగా కాళ్ళకూరి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలు.ప్రారంభం.




**భీమవరం అక్టోబర్ 9 శ్రీ చక్ర**

స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామ వేదస్వామి వారి ఆలయంలో మంత్రోచ్ఛారణలతో ఆలయ అర్చకులు, వేద పండితులు ఫణి కుమార్ శర్మ , వెంకటరమణ ఆచార్యత్వమున శ్రీ స్వామివారి వారికి సప్త నది జలాభిషేక పూర్వక పవిత్రోత్సవములు ఘనంగా ప్రారంభమైనవి.ఇందుగా శ్రీ స్వామివారిని ఆలయ ప్రదక్షిణం గావించి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ఋత్విక్ వరుణ,దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, నీరాజనం మంత్రపుష్పములు, తీర్థ గోష్టి, ప్రసాద వితరణ కార్యక్రమములు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి దేవస్థానం ధర్మకర్తల మండల అధ్యక్షులు దండు. వెంకట కృష్ణంరాజు, ధర్మకర్తల మండల సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ మోకా. అరుణ్ కుమార్ మరియు సిబ్బంది తగిన ఏర్పాట్లను చేసినారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు.

**ఏలూరు, అక్టోబర్ 9 (శ్రీచక్ర)**

ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముద్దాయి వల్లాల మోసారావు అలియాస్ మోజేష్ అనే వ్యక్తిని , ఏలూరు అర్బన్ తహసిల్దార్ సోమశేఖర్ సమక్షంలో అదుపులోనికి తీసుకొన్నారు. అతని నుండి ఒక కేజీ 300 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మెసారావు గుంటూరు జిల్లా నిదానంపాడు గ్రామానికి చెందిన వాడు. కాగా గత కొంతకాలంగా ఏలూరులో కుటుంబంతో నివసిస్తున్నాడు. గతంలో సదరు ముద్దాయి మార్చి నెలలోనూ ఆగస్టు నెలలోనూ గంజాయి వ్యాపారం చేసినట్లుగా కేసులు నమోదు కాగా అతని గురించి తీవ్రమైన గాలింపు చర్యలు చేపట్టిన నేపథ్యంలో ముద్దాయిని నిన్న సాయంత్రం అరెస్టు చేసి గౌరవ కోర్టు వారి ఎదుట ప్రవేశపెట్టగా, ముద్దాయికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది.

# భీమవరం ఇందిరమ్మ కాలనీలో దసరా పండుగకు శ్రీకారం.

అమ్మవారి మాలాధారణలతో పూజలు.

**భీమవరం అక్టోబర్ 9 శ్రీ చక్ర**



పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో ఇందిరమ్మ కాలనీ 12వ వార్డులో గత 14 సంవత్సరాల గా ఎంతో భక్తి శ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు దాతల సహకారంతో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఇంద్రమ్మ కాలనీ ఇంచార్జ్ భీమవరం పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చింతాడ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం ఎనిమిది గంటలకు ఇంద్రమ్మ కాలనీలో పందిరి రాట ను కార్యక్రమ నిర్వాహకులు కాలనీ పెద్దలు చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాడ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు కార్యక్రమాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు గాన గంధర్వుడు పిప్పళ్ళ ప్రసద్ సాయి సంకీర్తనలు. భజనలు సంకీర్తనలు ఆఖరి రోజు రోజున అన్నదానం అలాగే అమ్మవారి ఊరేగింపుతో కార్యక్రమాలు ముగిస్తాయని భక్తులు సహాయ సహకారాలు మరువలేమని యువతను చెడు మార్గంలో పోకుండా ఈ ఆధ్యాత్మిక చింతన తో అందరికీ మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్డు ఏడుకొండలు, తోట సతీష్, తోట సురేష్, నరసింహారావు, జడ్డు శ్రీను, పేరూరి దుర్గారావు, చింతాడ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ

అమ్మవారికి ఖడ్గము,అక్షయపాత్ర వితరణ

**భీమవరం అక్టోబర్ 9 శ్రీ చక్ర**



భీమవరం పట్టణం గునుపూడి గ్రామ దేవత శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ దేవాలయ మూల విరాట్ కు భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు దంపతులు ఖడ్గము అక్షయపాత్రలు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ సాయి ధర్మకర్త చింతాడ శ్రీనివాసులకు అందజేశారు. ఈసందర్భంగా ధర్మకర్త శ్రీనివాస్ మాట్లాడుతూ గునుపూడి గ్రామ దేవత కొంగు బంగారంగా భక్తులందరికీ అండగా ఉంటూన్న శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ దేవాలయ మూలవిరాట్ కు ఇందుకూరి సుబ్రమణ్యరాజు దంపతులు వెండి ఖడ్గము అక్షయ పాత్రలు సమకూర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ భక్తులు కోర్కెలుతీర్చి అందరికి క్షేమం కోరుతూన్న శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మవార్లు వెండి ఖడ్గము అక్షయ పాత్రలు సమకూర్చుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయి ధర్మకర్త చింతాడ శ్రీనివాస్ మాజీ ధర్మకర్త ఆదిలక్ష్మి రజక సంఘం గౌరవ అధ్యక్షులు ఆదిత్య బాబి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు ఏర్పాట్లు

జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి

**భీమవరం:అక్టోబరు 09,శ్రీ చక్ర**

రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కాలేజీ సమావేశ మందిరంలో ధాన్యం సేకరణపై అవగహన మరియు శిక్షణా సదస్సు కార్యక్రమాన్ని సంభందిత అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెక్నికల్ అసిస్టెంట్లులతో నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళలో మన జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేందుకు కార్యచరణ రూపొందించు కోవాలన్నారు. రైతు పండించిన ధాన్యం అంతా కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా స్నేహపూరిత వాతావర ణంలో అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. జిల్లాలో 314 రైతు బరోసా కేంద్రాల పరిధిలో 1 లక్ష 95 వేల 873 ఎకరాలు వరి సాగు జరిగిందన్నారు. 4 లక్షల 65 వేల 393 మెట్రిక్ ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది అన్నారు. ఈ నెల 15వ తేదీన తాడేపల్లిగూడెం రైతు బరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇంబ్బందులు తలెత్తకుండా పక్కాగా ముందస్తు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. హమాలి, వాహనాలు, గోనే సంచులు ఖర్చులను ఆ రైతు పెట్టుకుంటే తిరిగి ఆ నగదును రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు కల్లం నుండి ధాన్యం సేకరిస్తున్నాము కనుక ధాన్యం కొనుగోలు నూటికి నూరు శాతం సులువు అవుతుందన్నారు. రైతులకు అవగాహన సదస్సుల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండే సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి




ఉండాలని, పూర్తి స్థాయిలో టెక్నికల్ పరికరాలు, తగినన్ని గోనె సంచులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాదు, డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసివో యం.రవి కుమార్, ఏయస్ వో యం.రవి శంకర్, తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, డేటా ఎంట్రీ అపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతు బరోసా కేంద్రాలు సిబ్బంది, హెల్పర్సు, తదితరులు పాల్గొన్నారు.రైతుల వద్ద ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు ఏర్పాట్లు.

# టిడిపి అధినేత చంద్రబాబు నీతి నిజాయితీ నిర్దోషిత్వంతో బయటికి విడుదల..

రిలే దీక్షలో టిడిపి నాయకులు శ్రేణులు..

**ప్రత్తిపాడు,అక్టోబర్ 9 ( శ్రీ చక్ర)**

టిడిపి అధినేత చంద్రబాబు నీతి నిజాయితీలు నిర్దోస్తత్వంతో బయటికి విడుదల అయ్యాక తెలుస్తుందని బోగస్ కేసులతో అక్రమంగా అరెస్టు అయిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నిజాయితీ నిరూపించుకుని నిర్దోషిగా త్వరలో బయటకు వస్తారని ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా, పార్టీ నాయకులు అశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గస్థాయి లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షా శిబిరం గత 27 రోజులుగా నిర్వహించడం జరుగుతుంది. సోమవారం నియోజకవర్గ తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్, సోషల్ మీడియా, జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరం లో కూర్చుని వారికి సంఘీభావంగా ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా, నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణ బాబులు పాల్గొని ప్రసంగించారు.అనంతరం దీక్ష లో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప జేయటం జరిగింది.సత్య ప్రభ రాజా మాట్లాడుతూ ఈ దీక్షలో పాల్గొన్న తెలుగు యువత, టి. ఎన్. ఎస్. ఎఫ్, సోషల్ మీడియా, జన సైనికులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.రౌతులపూడి మండలం నుండి పైల




అశోక్,పల్లి కుమార్,కొరుప్రోలు దనరాజ్,వేమల సురేష్,శంఖవరం మండలం నుండి బద్ది రామకృష్ణగాబు శివ,ప్రత్తిపాడు మండలం నుండి వెలుగుల నానిబాబు,సారిపల్లిలోకేష్,పోల్నాటి భగవాన్,కొప్పన నాని,అమరాది శ్రీను, రామకుర్తిసూరిబాబు,సూర్నీడి సత్య శ్రీను ముప్పనబోయిన ఏసుబాబుఏలేశ్వరం మండలం, నుండి పెంటకోట శ్రీధర్,అంజూరి రాంబాబుబుజ్జిరాజు, మోర్త నాగేశ్వరావు మొలుగు రవి,సెల్వా శ్రీను,లొండా లోవరాజు,ఎర్రవరం సతీష్,బచ్చుల శివ,తదితరులు పాల్గొన్నారు.

# వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీ గీత,ఎమ్మెల్యే పర్వత నియోజకవర్గంలో

కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన జిల్లా నాయకులు

**ప్రత్తిపాడు, అక్టోబర్ 9 ( శ్రీ చక్ర )**

ప్రత్తిపాడు,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశిస్తే ఏ పార్టీ కార్యమ్యాన్ని అయినా విజయవంతంగా పూర్తి చేయడంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ముందు ఉంటారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనడానికి వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమమే ఉదాహరణ అని పార్టీ శ్రేణులు వివరించారు.రాష్ట్రంలో దాదాపు చాలా నియోజకవర్గాల్లో కంటే ముందు మండలాల వారీగా ఈ కార్యక్రమంతో ప్రతి వైస్సార్సీపీ కుటుంబ సభ్యుడితో మమేకమైన ఘనత ఎమ్మెల్యే పర్వతకే దక్కుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలో కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వతతో పాటు ఎంపీ వంగా గీత విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గీత మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కుల,మత,పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు.ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండా రెపరెపలాడించి సీఎం జగన్మోహన్రెడ్డికి కానుకగా. ఇవ్వాలని కార్యకర్తలకి పిలుపునిచ్చారు.అందరూ బాధ్యతగా తీసుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.ప్రతి గ్రామంలో గడప గడపకు పార్టీ క్యాడర్ వెళ్ళి పార్టీ విధానాలు,ప్రభుత్వ పథకాలు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,మండల పార్టీ ప్రెసిడెంట్ పంచాది వీరబాబు,మండల జెసిఎస్ ఇంచార్జి రామిశెట్టి చినబాబు,ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,వైస్ ఎంపీపీ బంక్ శ్రీను,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేరు కృష్ణ,అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబెర్ దలే చిట్టిబాబు,రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు,సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్,కో ఆప్షన్ మెంబెర్ గంటా



చంటిబాబు,నాయకులు గుడాల వెంకటరత్నం,గొనగాల అప్పలరాజు,మామిడి నరసింహమూర్తి,రామిశెట్టి నాని,కొప్పన గంగారావు,ఒమ్మి రమణ,లొండా బాబు,పినిశెట్టి ప్రకాష్,వాసా రాజు,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,సోషల్ మీడియా సభ్యులు ఉమ్మితి వెంకటరమణ,రామకుర్తి సత్యరాజా,సామన శివాజీ,మండల సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు,అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతలు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారం సద్వినియోగం చేసుకోవాలి.

**వీరవాసరం అక్టోబర్ 9 శ్రీ చక్ర**

అంగన్వాడి సెంటర్ ద్వారా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు మెరుగైన ఆహారం అందించడం అభినందనీయమని నవుడూరు గ్రామ సర్పంచ్, నల్లిమెల్లి వేణుగా, ఎంపీడీవో కే. జ్యోతి పేర్కొన్నారు.సోమవారం వీరవాసరం మండలం నవుడూరు పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్భంగా నవుడూరు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కే జ్యోతి, సర్పంచ్ నల్లిమిల్లి వేణుక మాట్లాడుతూ అంగన్వాడి సెంట్రర్ ద్వారా అందిస్తున్న ఆహారం చాలా చాలా బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ గీత రామలక్ష్మి, రాజేశ్వరి, బంగారి, సూర్యవతి,రాణి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు



# చంద్రన్నకు మద్దతుగా ఉందాం

తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని పలు గ్రామాలు లింగసముద్రం ..తూర్పుపల్లి భీమవరం.. నాయుడుపాలెం గ్రామాలలో పర్యటించిన డాక్టర్ మస్తాన్ యాదవ్.

**శ్రీ చక్ర డక్కిలి మండలం**

వెంకటగిరి నియోజకవర్గం తెలుగుదేశం యువ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ...చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు మద్దతుగా నిలుద్దాం అనే నూతన కార్యక్రమం పై ప్రతిరోజు ప్రజల్లో తిరుగుతూ చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై కక్ష పూరితంగా కేసులు బనయించారని ఆయనకు మనమందరం మద్దతు తెలియజేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో తూర్పుపల్లి ఎస్సీ కాలనీలోని ప్రజలు మస్తాన్ యాదవ్ కి పలు సమస్యలు చెప్పుకొచ్చారు. మేము చిన్నప్పటి నుంచి చూస్తున్నాము మాకు ఇక్కడ మార్పు ఏమీ కనిపించడం లేదు, అన్నారు. రెండు నెలలుగా రేషన్ సరుకులు సక్రమంగా అందడం లేదని రోడ్లు సక్రమంగా లేవని త్రాగునీటిలో శుద్ధ చేరడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాపోయారు. మాకు ఉన్న వాటర్ ట్యాంక్ తెలుగుదేశం హయాంలో నిర్మించిందని తెలిపారు. డాక్టర్ మస్తాన్ యాదవ్ గ్రామ సర్పంచి లక్ష్మీనారాయణకు ఫోన్ చేసి రేషన్ సరుకులు లేటుగా ఇవ్వడంపై గ్రామస్తుల సమక్షంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మన ప్రభుత్వం వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం అయితే మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తామన్నారు. మస్తాన్ యాదవ్ మనమందరం కలిసి చంద్రబాబు కి మద్దతుగా నిలబడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట రామచంద్రయ్య, సుబ్రహ్మణ్యం, కిరణ్, మురళి,



వెంకటరత్నం, మారెళ్ళ వెంకటాద్రి, బాపూజీ, గరిటి చెంచయ్య యాదవ్ ,మస్తాన్ యాదవ్ అభిమానులు యువత పాల్గొన్నారు.

# ఏకవీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి





**తిరుచానూరు, అక్టోబర్ 9 (శ్రీచక్ర)**

కే.ఎస్.ఆర్. కళ్యాణమండపంలో పెరటాసి మాసం సందర్భంగా తమిళనాడు నుండి గోవింద మాలలు ధరించి పాదయాత్రగా వచ్చే భక్తులకు ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుచానూరు సర్పంచ్ కె రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఏకవీర ఫౌండేషన్ ద్వారా జరిగే ఈ అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా నాలుగో సంవత్సరం పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం అంతా అమ్మవారి దయ అని గుర్తు చేసుకున్నారు. అలాగే ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ పెరటాసి మాసం సందర్భంగా దాదాపుగా 200 కిలోమీటర్ల నుండి గోవింద మాలలు ధరించి పాదయాత్రగా వచ్చే భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమానికి తిరుచానూరు సర్పంచ్ కె రామచంద్ర రెడ్డి పిలవగానే రావడం వారి సేవా తత్వానికి నిదర్శనమని కొనియాడారు. దాదాపుగా 200 కిలోమీటర్లు కాలినడకన వచ్చే భక్తులకు . వందమంది భక్తులు ఈ అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ఎంపీటీసీ యోగానంద రెడ్డి, వాసు, ఆర్.ఆర్.యూత్ పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించుకోవాలి - కమిషనర్ హరిత

**తిరుపతి, అక్టోబర్ 9 (శ్రీచక్ర)**

ఖాళీ స్థలాల్లో చెత్తను వేయడం, నిల్వ వుంచుకోవడం చేయరాదని, ఇందు వలన దోమలు పెరెగడం, క్రిమి కిటకాలకు నివాసాలుగా మారడం జరుగుతుందని, వెంటనే నగరంలోని ఖాళీ స్థల యజమానులు తమ స్థలాలను శుభ్రం చేయించుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత ఐఏఎస్ అర్జీలను స్వీకరించారు. కొర్లగుంట మారుతీనగర్ నుండి వచ్చిన ఒక పిర్యాధులో తమ ఇంటి ప్రక్కన వున్న ఖాళీ స్థలంలో చెత్త వేస్తున్నారని, అందువలన పాములు, పురుగులు వస్తున్నాయనే పిర్యాధుపై కమిషనర్ స్పందిస్తూ తమ సిబ్బంది పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని చెప్పడం జరిగింది. సదరు పిర్యాధుపై కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ నగరంలోని ఖాళీ స్థలాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేసే వారిని గుర్తించి తగు జరిమానాలు విదించాలని శానిటేషన్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 29, స్పందనకు 33 పిర్యాధులు అందగా, వాటిలో ముఖ్యంగా చెన్నారెడ్డి కాలనీ ప్రైవేటు వ్యక్తులు వాటర్ ప్లాంట్ పెట్టి ప్రక్కనున్న మునిసిపల్ కమ్యూనిటీ హాల్ నుండి కరెంట్ వాడుతున్నారని, వెంకటరెడ్డి కాలనీలో తెలుగుగంగ నీటిలో మురుగునీరు కలుస్తున్నదని, పద్మావతి పురంలో కుక్కల సమస్య అధికంగా వున్నదని, భైరాగిపట్టెడలో హర్ష చికెన్ సెంటర్ వలన దుర్గంధం వస్తున్నదని, తిరుప్పావై మార్గమునందు వెల్డింగ్ షాపుల వలన ధ్వని కాలుష్యం ఎక్కువగా వున్నదని, డి.బి.ఆర్ హాస్పిటల్ రోడ్ వాసవి టవర్స్ వద్ద స్పీడ్ బ్రెకర్లు వేయించాలని, చెన్నారెడ్డి కాలనీలో రోడ్డును ఆక్రమించి మెట్లు, బాత్రుమ్ కట్టినారని, అదేవిధంగా కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ పిర్యాధుల పరిష్కారానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోని సకాలంలో పరిష్కరించాలని తిరుపతి నగరపాలక సంస్థ



కమిషనర్ హరిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫిసర్ డాక్టర్ నాగేంధ్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సర్వేయర్ దేవానంద్, సూపర్డెంట్లు, డిఈలు, ఆర్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్

**తిరుపతి, అక్టోబర్ 9 (శ్రీచక్ర)**

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంత%శీ%గా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమ%శీ%లో ఎస్ డి సి లు జి యన్ ఎస్ ఎస్ కోదండామిరెడ్డి , ఏ పి ఐ ఐ సి శ్రీనివాసులు, ప్రోటోకాల్ భాస్కర్ నాయుడు తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు కలెక్టరేట్ ఎ ఓ జయరాములు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖ - 172, హౌసింగ్-8 , డి ఆర్ డి ఎ -1, మునిసిపల్ కార్పొరేషన్- 6, విద్యుత్ శాఖ- 10, పంచాయతీరాజ్ - 10, పోలీస్ శాఖ -24 , పి డి డి ఆర్ డి ఏ %--% 1, ఎం పి డి ఓ -6, రిజిస్ట్రేషన్ శాఖ- 1, పరిశ్రమల శాఖ -2, అగ్రికల్చర్ -2, పి డి ఐ సి డి ఎస్ -2, గురుకుల పాఠశాల -1, ఎంప్లాయ్మెంట్ - 1, ఇరిగేషన్-1, ఖజానా శాఖ - 1, పి డి డ్వామా-2, లు కలిపి 251 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు..... డాక్టర్ చంద్రప్ప అధ్యక్షులు తిరుపతి జిల్లా



**శ్రీకాళహస్తి అక్టోబర్ 9 ( శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా అధ్యక్షుడు డా.చంద్రప్ప గారు తిరుపతి జిల్లా నూతన కమిటీను ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ లోని నివాసం నందు నూతనంగా జిల్లా కమిటీలో ఎన్నికైన నాయకులు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు, సత్యవేడు ముని కృష్ణయ్య ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా చంద్రప్ప గారు శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చంద్రప్ప గారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయానికి జిల్లా కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని భారత దేశంలో నరేంద్ర మోడీ గారిని విశ్వ గురువుగా నిలపాలని మరొక్కసారి మోడీ పాలన కోసం సమిష్టిగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి మునిరాజా, సత్యవేడు ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వి. చెంచయ్య నాయుడు, సర్వేపల్లి నియోజకవర్గం గూడూరు ఎస్సీ, ఎస్టీ ఇంచార్జ్ ఏ మురళి గారు, గూడూరు ఎస్ సి మోర్చా టౌన్ అధ్యక్షులు గోపి కృష్ణ గారు ఇతరులు పాల్గొన్నారు.

## టీటీడీకి భక్తుల విరాళాలు



**తిరుపతి,అక్టోబర్ 09(శ్రీచక్ర):**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషబాబు ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి నిత్య అన్నదాన ప్రసాదానికి విరాళంగా 11 లక్షల 1116 రూపాయలు దాతలు అందించారు.తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి,ఈవో ధర్మారెడ్డికి రాజమండ్రి వాస్తవ్యులు డాక్టర్ నారాయణరావు మరియు పెనుగొండ వాస్తవ్యులు చంద్రమౌళి రెడ్డి,వెన్న హరిబాబు,శైలజ కుటుంబ సభ్యులు నిత్య అన్నదానానికి 10 లక్షల రూపాయల విరాళంగా అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇతర పాలక మండల సభ్యులు గాదిరాజు సుబ్బరాజు,నాగసత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పాలక మండలి సభ్యులను కలసిన వీవర్స్ ఫెడరేషన్ నాయకులు



**తిరుమల,అక్టోబర్ 09(శ్రీచక్ర):**

ఉభయ గోదావరిజిల్లాల ఫైనాన్సియర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రేపూరి సూర్య నారాయణ,విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం మాజీ పాలక మండలి బీరక ప్రసాద్ ఆధ్వర్యంలో తిరుమల పుణ్య క్షేత్రంలో,టీటీడీ పాలక మండలి సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బారాజు,నాగ సత్య యాదవ్,మేకా శేషబాబు,వీవర్స్ ఫెడరేషన్ ఏపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ మన్నెముద్దు శ్రీనివాసులు,జాతీయ కోర్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం, భజన సమాఖ్య మండలికి మందిరం తదితర కొన్ని కీలక విషయాలను చర్చించడం జరిగింది.

## శ్రీకాళహస్తి ఆర్ టి సి డిపో మేనేజర్ దృష్టి సమస్యలు డయల్ 9959225673 మేనేజర్.

**శ్రీకాళహస్తి అక్టోబర్ 9 ( శ్రీచక్ర) :**

శ్రీకాళహస్తి ఆర్ టి సి మధ్యాహ్నం 2.00గం" ల నుండి 4.00 గం" ల వరకు డయల్ యువర్ డి యం. కార్యక్రమము నిర్వహించ బడును. ప్రయాణికులు తమ సమస్యలను ఫోన్ ద్వారా డిపో మేనేజర్ దృష్టి కితిసుకొని వచ్చి పరిష్కరించు కోవలసినదిగా కోరడమైనది. డిపో మేనేజరు గారి ఫోన్ నెంబరు. 9959225673

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి, అక్టోబర్ 9(శ్రీచక్ర) :**

వనపర్తి పట్టణంలోని 30 వ వార్డు జంగిడి పురంలో సీసీ రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి క్రీస్తు సీఎం స్పెషల్ డెవలప్మెంట్ ద్వారా విడుదలైన నిధులకు రూ. 50 లక్షలతో స్థానిక కౌన్సిలర్ వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ భూమి పూజ చేసి సోమవారం ప్రారంభించారు. వనపర్తి బాలుర డిగ్రీ కళాశాల కాంపౌండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , రాఘవేందర్ బారసా నాయకులు ఆగుపోగు కుమార్ బాబురావు, జంగిడి పురం కాలనీవాసులు రాములు, కురుమయ్య, రామ్ రెడ్డి, సూర్య. శేఖర్ రెడ్డి, బాలస్వామి, కాంతారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భారసా మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిన బీజేపీ అగ్రనేతలు



**వనపర్తి, అక్టోబర్ 9(శ్రీచక్ర) :**

భరతీయ జనతా పార్టీ అగ్రనేతలు జిల్లా దళితమోర్చ అధ్యక్షులు కుమార్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బాబురావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో సోమవారం బారసాలో చేరారు. 30సంవత్సరాలనుండి బీజేపీ లో పనిచేసిన నేతలు నిరంజన్ రెడ్డి వనపర్తికి చేసిన అభివృద్ధిని చూసి బారసాలో చేరారు. కార్యక్రమంలో బారసా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కాగితల లష్మినారాయన, జగదీశ్ రెడీ పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు రక్ష...

## వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి

**తుగ్గలి, అక్టోబరు 9(శ్రీ చక్ర)**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన "జగనన్న ఆరోగ్య సురక్ష" పథకం పేద ప్రజలకు రక్ష అని మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి అన్నారు. సోమవారం ఎద్దులదొడ్డి గ్రామంలో వైద్యఆరోగ్య శాఖ వారు ఏర్పాటు చేసిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక వైద్యులు గ్రామాలకు వచ్చి,ప్రజలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.కర్నూలు నుండి విచ్చేసిన ఆర్థోపెడిక్ వైద్యులు శ్రీకాంత్,జనరల్ ఫిజీషియన్ శిరీష,కంటి వైద్య నిపుణులు హనుమంత్ రెడ్డి,వైద్యులు ప్రవీణ్ కుమార్, హరిత,డిపియంఓ మరియా దాస్ లు శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేశారు.104,వైద్య సిబ్బంది రోగులకు మందులు పంపిణీ చేశారు. అంగన్వాడీ సిబ్బంది స్టాల్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు విజయ్ రెడ్డి,రాజు,హరిచంద్ర, రామాంజనేయులు,ఎంపీడీవో సావిత్రి,డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్,పంచాయతీ కార్యదర్శి శివ,విఆర్ఓ కాశి రంగస్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ,పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్లు నాగమ్మ,వెంకట రమణయ్య, ఫార్మసిస్ట్ రమేష్,ఎమ్మెల్హెచ్పి శిరీష,హెల్త్ కార్యదర్శి దీప,సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో ఘోర ప్రమాదం

**కడప, అక్టోబరు 9(శ్రీ చక్ర)**

వైఎస్సార్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆటో, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి సమీపంలో ప్రమాదం జరిగింది. కడపకు చెందిన ఆజాద్ నగర్ కాలనీ చెందిన ముస్లింలు ఆటోలో మల్లెల వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులు మహమ్మద్ (25), షాకీర్ (10), హసీన (25), అమీన (20)గా గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టానికి తరలించారు. క్షతగాత్రుల రోదనలతో ఆ ప్రాంతం భీకరంగా మారింది. స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు భరోసా

## సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన మంత్రి వేణుగోపాలకృష్ణ

**విజయవాడ,అక్టోబరు 9(శ్రీ చక్ర)**

వైఎస్ జగన్ అంటే ఒక సంకల్పమని ఆంధ్ర ప్రదేశ్ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశంలో అయన మాట్లాడారు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని, బడుగు, బలహీన వర్గాలకు కేబినెట్లో స్థానం కల్పించారన్నారు. పేదరికాన్ని రూపుమాపడమే సీఎం జగన్ లక్ష్యమన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి సిపిఎం డిమాండ్

**తిరుపతి, అక్టోబర్ 9 (శ్రీచక్ర)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇస్తున్నప్పటికీ పరిష్కారం మాత్రం ఉండడం లేదు. జిల్లా స్థాయి అధికారులు సమస్యలు పరిష్కరించమని తాసిల్దారులకు, సంబంధిత శాఖలకు , అధికారులకు అర్జీలు పంపుతున్నప్పటికీ ఆన్లైన్లో నమోదు అవుతున్నప్పటికీ పరిష్కారం మాత్రం ఉండడం లేదు. పెళ్లకూరు మండలం నెలబల్లి రెవిన్యూ అక్క గారి పేట దళితుల భూములు నేషనల్ హైవే కి తీసుకున్నప్పటికీ వారిలో ఐదు మందికి పరిహారం చెల్లించక భూములు చూపక గత రెండు సంవత్సరాలుగా ఆఫీసుల చుట్టూ తిప్పుకోవడం చూస్తుంటే ఈ విషయం స్పష్టమవుతుంది. ఇదే విషయంపై బాధితులు జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించడం జరిగింది. ఓజిలి మండలంలోని వీర్లగునపాడు రెవెన్యూ కు చెందిన భూములను గూడూరు మండలం కాంద్ర గ్రామస్తులు సాగు చేసుకుంటున్నారు ఈ భూములపై పెంచల రాజు అని భూస్వామి కన్నుబడి సుమారు 50 ఎకరాలపైగా ఆక్రమించుకొని ఇనుపకంచె వేసి అనుభవిస్తున్నప్పటికీ అక్కడ తాసిల్దారు గారికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం శోచనీయం. నివేదికలు పై అధికారులకు పంపుతున్నామని చెప్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పేదలకు అన్యాయం జరుగుతోంది. ఇదే విధంగా రేణిగుంట మండలం తారకరామా నగర్ సుందరయ్య కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో కూడా నిర్లక్ష్యం వేస్తున్నారు ఒకరికి విద్యుత్ మీటర్లు ఇచ్చి ఎక్కువ మంది పేదలకు మీటర్లు ఇవ్వకుండా చీకటిమయం చేస్తున్నారు. పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు రైతు సంఘం



జిల్లా ప్రధాన కార్యదర్శి పి హేమలత, సంక్రాంతి వెంకటయ్య, రాపూర్ సుబ్రహ్మణ్యం, సత్య శ్రీ రాజా శివానందం గోపి గోవిందు జయంతి తదితరులు పాల్గొన్నారు. వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

# నీ ఓటు ప్రపంచ స్థితి గతులను మారుస్తుంది

## ప్రలోభాలకు లొంగకు...

## విలువైన ఓటును అమ్ముకోకు

## సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

**నిజామాబాద్, అక్టోబర్ 9(శ్రీ చక్ర)**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డా. గంప హనుమ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్ గార్ల సూచనల మేరకు ఓటు హక్కు ప్రాధాన్యత విలువను ప్రజల దృష్టికి తీసుకుపోవాలని నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బి.దత్తద్రి గౌడ్ సూచించారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై ఎస్జేడబ్ల్యూహెచ్ఆర్సీ నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్.బి దత్తాద్రి గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సమాజంలో ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు అన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం, పౌరులు తమను ఎవరు పరిపాలించాలో మరియు వారు ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుంది అన్నారు. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. ఇది యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (1948), పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక (1966) ద్వారా రక్షించబడిందన్నారు. అనేక దేశాలలో, ఓటు హక్కు జాతీయ రాజ్యాంగాల ద్వారా కూడా రక్షించబడిందని తెలిపారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ఆర్టికల్ 326 ప్రకారం హామీ ఇవ్వబడిందన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారం "ప్రతి రాష్ట్రంలోని ప్రజల సభకు, శాసన సభకు ఎన్నికలు వయోజన ఓటు హక్కు ఆధారంగా ఉంటాయన్నారు. భారత పౌరుడు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు లేని ప్రతి వ్యక్తి తగిన శాసనసభ ద్వారా లేదా ఏదైనా చట్టం ద్వారా నిర్దేశించబడవచ్చు అని తెలిపారు. తమ జాతీయ ఛైర్మెన్ డా కొప్పుల విజయ్ కుమార్ త్వరలో నిజామాబాద్ జిల్లాతో పాటు తెలంగాణా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఓటు హక్కు వినియోగం - వాటి విలువలు గురించి అవగాహన కార్యక్రమాలకు హాజరు కానున్నారని రాష్ట్ర ఛైర్మెన్ సంపత్ గౌడ్ తెలిపారని అన్నారు. ప్రజలకు తమ సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్




కౌన్సిల్ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# సురక్షతో నాణ్యమైన వైద్యం - వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం

**శ్రీచక్ర, వెలిగండ్ల**

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందుతుందని కటికల వెంకటరత్నం అన్నారు. వెలిగండ్ల మండలం గుడిపాటి పల్లి గ్రామంలో హైస్కూల్ నందు సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అందులో భాగంగా ప్రతి గ్రామంలో క్లినిక్ ఏర్పాటు చేసి అందులో వైద్య సిబ్బంది కొరత లేకుండా పూర్తిస్థాయిలో నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో ఏ ఆరోగ్య సమస్య వచ్చిన ఇంటి ముందుకే వచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారని ఇలాంటి సేవలు దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, డాక్టర్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, పంచాయతీ



సెక్రటరీ షకీలా, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు

**హైదరాబాద్, అక్టోబరు 9(శ్రీ చక్ర)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ సర్కారు తీపికబురు అందించింది. రాష్ట్రంలోని ఉద్యోగులు, పింఛనర్ల కోసం 'ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్'ను ఏర్పాటు చేశారు. ఈ కొత్త 'ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఇఉూ)' అమలుకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. దీనిద్వారా ఉద్యోగులు, పింఛనర్లతో పాటు కుటుంబసభ్యులకూ ప్రయోజనం కలగనుంది.పథకం నిర్వహణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో బోర్డును ఏర్పాటు చేశారు. అధికారులు, ఉద్యోగులు, పింఛనర్లు సభ్యులుగా వ్యవహరిస్తారు. దీనికి సంబంధించి జీవో నంబర్ 186ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఉద్యోగుల విరాళంతోనే ఈ కొత్త పథకం అమలుకానుంది. బిస్వాల్ కమిటీ సిఫారసుల మేరకు కొత్త పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉద్యోగులందరికీ సమాన విరాళంతో సమాన చికిత్స అనే విధానాన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగులు, పింఛనర్లకు హెల్త్ స్కీమ్ అమలు సంతోషకరమని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటుపై సీఎం కేసీఆర్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన విధానంతో ఉద్యోగులు, పింఛనర్లు, కుటుంబీకులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయన్నారు. ఉద్యోగులు, పింఛనర్ల సంక్షేమానికి భారాస ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని అదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న వెల్లడించారు. బట్టి సావర్గామ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఎమ్మెల్యే జోగు రామన్న ఇళ్ల స్థలాల కోసం భూమి పూజ చేశారు. ఆదిలాబాద్ జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాల కల నెరవేరిందని ఎమ్మెల్యే రామన్న అన్నారు. ముందుగా జర్నలిస్ట్ జేఏసీ సభ్యులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ . ఆదిలాబాద్ లో ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలాల కోసం జర్నలిస్టులు చేసిన పోరాటం ఫలించింది అని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. జేఏసీ పోరాటంతో పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా జేఏసీ కన్వీనర్ దేవేందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ఇంటి స్థలాల కేటాయింపులు ప్రత్యే ప్రత్యేక చొరో చూపిన ఎమ్మెల్యే జోగమ్మ అన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర అమోఘంతెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఆమోఘమైందని ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ నేత కేసీఆర్ చేసిన పోరాటంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని గుర్తుచేశారు. ఉ ద్యమ సమయంలో టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది జర్నలిస్టులు కదిలి ఉద్యమ నేత కేసీఆర్తో కలిసి కదం తొక్కారని గుర్తుచేశారు. సిఎం కేసిఆర్ సహకారంతో ఇండ్ల స్థలాలకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ సర్కారుతో జర్నలిస్టు లది తల్లీబిడ్డల అనుబంధమని ఎమ్మెల్యే అన్నారు.

# యాత్ర 2' నుంచి ఫస్ట్ లుక్ విడుదలఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి




రాజకీయ జీవితంపై తెరకెక్కుతున్న సినిమా 'యాత్ర 2'. ఈ సినిమాకు మహీవీ రాఘవ్ దర్శకుడు. 2019లో విడుదలైన యాత్రకు ఇది సీక్వెల్. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన పాదయాత్ర ఆధారంగా తెరకెక్కిన యాత్ర సినిమా అప్పట్లో సంచలనం సృష్టించింది. వైఎస్సార్ పాత్రలో మలయాళ 'సూపర్ స్టార్' మమ్ముట్టి జీవించారు. ఇక యాత్ర 2లో కోలీవుడ్ స్టార్ జీవా.. వైఎస్ జగన్ పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్ రిలీజ్ చేయగా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. తాజాగా యాత్ర 2 నుంచి మేకర్స్ ఫస్ట్‌లుక్ విడుదల చేశారు. యాత్ర 2 ఫస్ట్ లుక్‌ను ఈరోజు ఉదయం మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్‌లో ఒకవైపు జీవా ఉండగా.. మరోవైపు మమ్ముట్టి ఉన్నాడు. మమ్ముట్టి, జీవా ఇన్‌టెన్స్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌లో 'నేనెవరో ఈ ప్రపంచానికి ఇంకా తెలియకపోవచ్చు కానీ ఒక్కటి గుర్తుపెట్టుకోండి.. నేను వైఎస్.రాజశేఖర్ రెడ్డి కొడుకుని' అంటూ పోస్టర్‌లో రాసుకోచ్చారు. ఫస్ట్ లుక్‌తో పాటు మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. యాత్ర 2 సినిమా 2024 ఫిబ్రవరి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఏపీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో 'యాత్ర' సినిమాను తెరకెక్కించారు. అత్యంత ప్రజాదరణను పొందిన ఈ చిత్రంకు కొనసాగింపుగా వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరుని, 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ ఘటనల ఆధారంగా 'యాత్ర 2'ని తెరకెక్కిస్తున్నారు. 'యాత్ర' చిత్రాన్ని 2019 ఫిబ్రవరి 8న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'యాత్ర 2' ని కూడా అదే తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుండడం విశేషం. యాత్ర ఫస్ట్ పార్టులో మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించగా.. సెకండ్ పార్టులో మమ్ముట్టి సహా జీవా లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ పొలిటికల్ థ్రిల్లర్ సినిమాను త్రి ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ప్రస్తుతం శరవేగంగా తెరకెక్కుతోన్న యాత్ర 2 చిత్రానికి మది కెమెరామెన్ కాగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. యాత్రలో జగపతి బాబు, రావు రమేష్, అనసూయలు కీలక పాత్రల్లో నటించిన విషయం తెలిసిందే.


# కాజల్ అందాల ప్రదర్శన





పెళ్లి తర్వాత కాజల్ తెలుగులో బాలయ్య సరసన భగవంత్ కేసరి అనే సినిమాలో హీరోయిన్‌గా చేస్తోంది. ఈ సినిమాలో అర్జున్ రాంపాల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది.శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. దసరాకు విడుదలకానుంది. కాజల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 60వ సినిమాకి సత్యభామ పేరు ఖరారు చేశారు. ఈ సినిమాని ఔరం ఆర్ట్స్ నిర్మిస్తోంది. అయితే ఈరోజుల్లో 60 చిత్రాలు పూర్తి చెయ్యడం అంటే మాటలు కాదనే చెప్పోచ్చు. 'లక్ష్మీ కళ్యాణం' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ తెలుగు, హిందీ, తమిళ చిత్రాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. కాజల్ ప్రస్తుతం ఇండియన్2 మూవీ లో నటిస్తుంది. స్టార్ డైరెక్టర్ శంకర్ షణ్ముఖం దర్శకత్వం వహించిన ఈ చిత్రం పై కాజల్ అగర్వాల్ ఎన్నో ఆశలు పెట్టుకుంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌ను జరుపుకుంటోంది. ఈ సినిమా వచ్చే సంక్రాంతికి విడుదలకానుందని తెలుస్తోంది. దీంతో పాటు కాజల్ తెలుగులో ఆచార్య తర్వాత బాలయ్య సినిమాలో నటిస్తోంది కాగా ఈ సినిమాలో కాజల్ నటించడానికి భారీగా డిమాండ్ చేసిందట. ఆమె అడిగిన మొత్తాన్ని కూడా ఇవ్వడానికి నిర్మాతలు రెడీ అయ్యారట. ఈ సినిమాలో నటించడానికి కాజల్‌కు 4 కోట్ల రెమ్యూనరేషన్ ఇస్తున్నట్లు సమాచారం. చూడాలి మరి ఈ వార్తల్లో నిజం ఎంతో.. ఇక ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరాకు విడుదలకానుంది. ఇక కాజల్, శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా వస్తున్న ఇండియన్ 2లో కీలకపాత్రలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా మొదలై, కొన్నాళ్లు షూటింగ్ జరుపుకుని ఆగిపోయింది. ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లినప్పటీ నుంచి ఏదో ఒక రూపంలో అవాంతరాలు వచ్చి పూర్తికాకుండా పోయింది. ఈ సినిమా కొంత భాగం షూటింగ్ జరిగిన తరువాత.. సెట్లో ప్రమాదం జరగడం.. ఆ తర్వాత నటుడు వివేక్ మృతి, దీనికి తోడు దర్శకుడు శంకర్‌కు, లైకా ప్రొడక్షన్స్ మధ్య అభిప్రాయ భేదాలు రావడం ఇలా కర్ణుడి చావుకు వెయ్యి కారణాలు అన్నట్లు.. అనేక కారణాల వల్ల ఈ సినిమా షూటింగ్ ఆగింది. ఇక ఆ తర్వాత కొన్నాళ్లకు శంకర్.. రామ్ చరణ్‌తో ఓ సినిమాను స్టార్ట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్‌ను జరుపుకుంటోంది. ఇక ఆ సినిమా అలా ఉండగానే శంకర్ భారతీయుడు2 కూడా రెస్యూమ్ చేశారు.. ఈ సినిమా 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాలో కమల్ హాసన్, కాజల్‌లతో పాటు రకుల్ ప్రీత్ సింగ్, సిద్దార్థ్, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతికి విడుదలకానుంది. చందమామ కాజల్ తన అందచందాలతో పాటు నటనతో కొన్నాళ్లపాటు తెలుగులో అలరించారు. ఇక ఇటీవలే ఓ బిడ్డకు జన్మనిచ్చిన కాజల్ ప్రస్తుతం సినిమాలకు విరామం ఇచ్చారు. అయితే ఆమె చిరవగా చిరంజీవి ప్రధాన పాత్రలో వచ్చిన ఆచార్యలో నటించారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా చేశారు. అయితే ఆమె నటించిన ఆ పార్ట్‌ను దర్శక నిర్మాతలు తొలగించారు.

# పాన్ ఇండియా మూవీగా జోజు జార్జ్ "ఆంటోని"..




పలు మలయాళ సినిమాలతో జోజు జార్జ్ తెలుగు వారికి సైతం దగ్గరయ్యాడు. నేరుగా తెలుగు సినిమాలు చేయకపోయినా ఆయన చేసిన పలు మలయాళ సినిమాలు తెలుగులో డబ్ అయి ఓటీటీలో రిలీజ్ అయ్యాయి. అలా ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయం అయ్యారు. ఇక ఆయన ప్రధాన పాత్రలో ఆంటోని అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మలయాళం, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో నవంబర్ 23న విడుదల కాబోతోంది. ఎయిన్స్టిన్ మీడియా, నెస్టల్ స్టూడియో %డ% అల్ట్రా మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై జోజు జార్జ్, కల్యాణి ప్రియదర్శన్ , చెంబన్ వినోద్ జోష్, నైలా ఉష ప్రధాన పాత్రల్లో ఈ సినిమాలో నటించారు. ఈ సినిమాకు జోషి దర్శకుడు కాగా ఎయిన్స్టిన్ జాక్ పాల్ నిర్మాతగా వ్యవహరించారు. బ్లడ్ రిలేషన్స్ తో కూడిన ఎమోషనల్ జర్నీ ఆంటోని అని చెబుతూ ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ లభించింది. ఇక ఈ సినిమా నుంచి టీజర్ ను దసరా సంధర్భంగా అక్టోబర్ 19న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా హీరో జోజు జార్జ్ మాట్లాడుతూ గతంలో నేను దర్శకుడు జోషి దర్శకత్వంలో చేసిన పోరింజు మరియం జోస్ నటుడిగా నాకు మంచి గుర్తింపు తెచ్చింది, ఆంటోని సినిమా కూడా అదే తరహాలో విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. ఇక ఈ సినిమాకు జెక్స్ బెజాయ్ సంగీతం అందించగా రెనాడివ్ సినిమాటోగ్రఫీ అందించారు.



# మరోసారి మెగా ఆఫర్ పట్టేసిన బుట్టబొమ్మ.. ?

బుట్టబొమ్మ పూజా హెగ్డే కెరీర్ ప్రస్తుతం అగమ్యగోచరంగా ఉంది అంటే అతిశయోక్తి కాదు. రెండేళ్లుగా ఈ భామకు హిట్ అన్నది లేదు. హిట్ లేకపోయినా అవకాశాలు వస్తున్నాయా.. ? అంటే.. వచ్చిన అవకాశాలు వచ్చినట్టే పోతున్నాయి. గుంటూరు కారం సినిమాలో పూజా తప్పుకుంది. డేట్స్ అడ్జస్ట్ చేయకపోవడంతోనే ఆమె తప్పుకుంది కానీ, వేరే ఇతర కారణాలు ఏవి లేవని గుంటూరు కారం మేకర్స్ చెప్పుకొచ్చారు. ఇక అంత డేట్స్ అడ్జస్ట్ చేయలేని బిజీగా పూజా ఏ సినిమాలు చేస్తోంది అనేది మాత్రం ఎవరికి అంతుచిక్కని విషయం. ఇక ఇవన్నీ పక్కన పెడితే.. ఎట్టేకలకు ఈ చిన్నది చాలా గ్యాప్ తరువాత పెద్ద ప్రాజెక్ట్ పట్టేసింది. మెగా ఫ్యామిలీలో మరోసారి అడుగుపెట్టింది. ఇప్పటికే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో జతకట్టింది. అన్ని బావుంది ఉంటే.. ఉస్తాద్ లో పవన్ సరసన కూడా నటించేది. కానీ, అది కుదరలేదు. ఇక అందుతున్న సమాచారం ప్రకారం.. పూజా.. మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ సరసన గాంజా శంకర్ లో నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. విరూపాక్ష సినిమాతో మంచి రీ ఎంట్రీ ఇచ్చినతేజ్.. తన తదుపరి సినిమాలను ఏరికోరి ఎంచుకుంటున్నాడు. ఇప్పటికే తేజ్ చేతిలో రెండు ప్రాజెక్ట్స్ ఉన్నాయి, ఇవి కాకుండా సంపత్ నంది దర్శకత్వంలో గాంజా శంకర్ అనే సినిమాను సెట్స్ పైకి తీసుకురానున్న విషయం తెల్సిందే. ఇక ఈ సినిమాలో తేజ్ సరసన పూజా హెగ్డే నటిస్తుందని సమాచారం. అయితే ఆమె డేట్స్ ఇచ్చిన వెంటనే సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారట. మరి ఇదే కదా నిజమైతే.. అమ్మడు కెరీర్ దీనిమీదనే ఆధారపడి ఉందని చెప్పొచ్చు. ఈ సినిమాతో పూజా మరోసారి రేస్ లోకి వస్తుందో లేదో చూడాలి.


Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**